సంపుటి 61 సంచిక 141 ఆగష్టు2021



# 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశం

## విషయ సూచిక


**సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి...........................................................................1**

సెక్రెటరీ రిపోర్ట్ – **అపర్ణ సుసర్ల..... ...........................................................................2**


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత – రంగారావు పెయ్యేటి ..........................................................................4

**భరతమాతకు అక్షరతిలకం- కె.టి పద్మజ................................................................,,.....................11**

ఉద్యోగం వరమా-షామీరు జానకీదేవి.......................................................................,...................15

అమ్మ భాషతో నేను-విజయ గొల్లపూడి........................ ..................................................22

కరోనా కాలం – శ్రీదేవి పెయ్యేటి...........................................................................................24

నన్ను వదలి నీవు పోలేవులే-కమల పరచ..................................................................29

సంగీత నాదామృతం - డా.పద్మ మల్లెల ..,,,,,,.............................................................31

దేముడికెరుక-విశ్వనాథం గండికోట..........................................................................34

జీవన్ముక్తి-ఉషా శ్రీదేవి శ్రీధర..................................................................................35

ప్రేమ-– రంగారావు పెయ్యేటి ....................................................................................36

సెల్ఫీ పిచ్చి-చిట్టెన్ రాజు వంగూరి.................... ...................................................39

బాలవాహిని.............................................................,..................................................50

నీహారిక-గొలుసుకట్టు నవల- నండూరి రామచంద్రరావు ..........................................................52

పాట నేర్చుకుందామా/పాడుకుందామా.......................................................................59

శిథిల నగరం – 4 - జి.వి.సోమనాధ శాస్త్రి...........................................................................60

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయ్!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | కో-ఆర్డినేటర్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | ప్రసాద్ రాంబొట్ల |


## సంపాదకీయం

మంగళప్రదమైన శ్రావణమాసంలో ఆగష్టు తెలుగువాహిని మాసపత్రిక పాఠకులందరికీ వినమ్ర నమస్సులతో మీ ముందుంచుతున్నాము. ఆగష్టు నెల ఎన్నో విశేషాలను సంతరించుకుంది. భారతీయులందరికీ ప్రత్యేకత స్వాతంత్ర్యదినోత్సవం 75 వత్సరాలు. రెపరెపలాడే భారతదేశ జాతీయపతాకం తో ముఖచిత్రంగా ఇస్తున్నాము. ఇంకా ప్రత్యేక వ్యాసం డా. కె.టి పద్మజ గారు అందించారు.

జావెలిన్ విసురుతో భారతదేశ చరిత్ర పుటలలో సువర్ణ అధ్యాయం లిఖించిన యువకిశోరం నీరజ్ చోప్రా.

తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలు. గొలుసుకట్టు నవల పేరుతో 45మంది రచయితలు అల్లిన సంగమం 'నీహారిక' మొదలైంది. వాహిని మాసపత్రికలో ప్రచురణకు అనుమతినిచ్చిన సంకలనకర్త శ్రీ నండూరి రామచంద్రరావుగారికి కృతజ్ఞతలు.

వాహిని మూడవసాహితీ సదస్సు అంతర్జాల వేదిక జూమ్ లో నిర్వహించనున్నాము. ఆసక్తి కల సాహితీ అభిమానులు మీ పేరు నమోదు చేసుకోవలసిందిగా కోరుతున్నాము.

ఇంతవరకు సురక్షితంగా ఆస్ట్రేలియా ఉంది అనుకుంటున్న తరుణంలో ఈసారి సిడ్నీ నగరంపై కరోనా రక్కసి కోరలు విసిరింది. రోజురోజుకు కోవిడ్ కేసులు పెరిగిపోతున్నాయి. రికార్డ్ స్థాయిలో లాక్ డౌన్ నిబంధనలు గ్రేటర్ సిడ్నీ ప్రాంతాలలో కొనసాగుతున్నాయి. 2020, 2021 సంవత్సరాలలో కాలచక్రం చాలా చప్పగా జారుకుంటూ ఎక్కడికీ కదలకుండా ప్రపంచమంతా జనులలో నైరాశ్యాన్ని నింపింది.

మనసు దిటవు చేసుకుని గాయపడిన హృదయాలు త్వరగా కోలుకోవాలని ఆశిద్దాము.

సాహిత్యపు సమాచారం, కథలు, కవితలు ఏర్చి కూర్చి తెలుగువారందరికీ సమయం ముందుకు సాగడానికి సిడ్నీ తెలుగు వాహిని మాసపత్రికను పూర్తిగా చదివి మీ స్పందనను తెలియచేయగలరని కోరుకుంటూ...

**మీ శ్రేయోభిలాషి**

**విజయ గొల్లపూడి**

**0438293687**

**vahini@sydneytelugu.org**


### ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: మధు బైరెడ్డి
0425 209 397


వైస్ ప్రెసిడెంట్: మోహన్ కుమార్ పరసు
0419 219 526


సెక్రెటరీ: : అపర్ణ సుసర్ల
0424 558 371


ట్రెసరర్: హరిబాబు కొల్లూరి
0425 291 032


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: కామేశ్వరి ఉడత
0424 937 166


కమిటీ మెంబర్: ప్రసూన కంభంమెట్టు
0405 445 662

### సబ్ కమిటీలు


తెలుగు వాణి కన్వీనర్ :
రాజా తల్లాప్రగడ
0422 953 668


తెలుగు వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు బడి కోఆర్డినేటర్
రావు పెద్దాడ 0456 226 000


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0424 558 371


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

### ఆఫీసర్స్


మూర్తి పోతుకూచి-రిటర్నింగ్ ఆఫీసర్


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Members,

A very warm Greetings from EC!

I hope you are all keeping well and safe as the complexities of the COVID-19 outbreak continue to impact us across the Greater Sydney Region and regional NSW.

EC are deeply grateful to all Sub-Committees Convenors and Co-Ordinators who continue to provide the same level of operational services by navigating through the Covid-19 crisis,

The EC has been working closely with sub-committees and the summary of activities are shared below:

- Telugu Badi is organising 'Schools Annual Day' on 27 Sep 2021 at Durga Devi Temple Auditorium. All our Telugu Badi's have switched to online classes.
- Telugu Vani weekly operations are running as normal with pre recorded Vani programs run by scheduled Broadcasters.
- Telugu Vahini third Sahithi Sadassu has been scheduled on 18 th September in zoom
- The Youth Networking Session has been rescheduled to 2 October 2021. Planning is underway to make this event a fun catch up session. Thanks to all the 50 young adults that have already registered to the event. EC is thankful to Sailaja Kambhammettu, Diwija Paramathmuni, Pallavi Rachakonda and Srinivas Byreddy for helping us plan this event.

Don't forget to select Telugu as our language when you fill out Census form on 10 August 2021.

Right now, we are all grappling with the impact of COVID-19 public health orders on our communities. This delay also has a flow-on effect on the 2021 STA AGM, and EC are working hard to resolve the issues thrown up by this delay.

We all need to do our part and get vaccinated as soon as we are able. Now we have a roadmap where everyone will have the opportunity to protect themselves and, in turn, our community. It gives us all a light at the end of the tunnel, and the ability for STA to plan for a more 'normal' future.

Best Regards,
Aparna Susarla,
Secretary Sydney Telugu Association.

❖❖❖❖❖

**సిడ్నీ తెలుగు అసోసియేషన్ సమర్పిస్తున్న తెలుగు వాహిని మూడవ సాహితీ సదస్సులో పాల్గొనటానికి ఆహ్వానం.**

**తెలుగు సాహిత్యంలో రచనలు, కథలు, ప్రముఖులపై సాహితీసదస్సులో ప్రసంగించదలచినవారు మీ పేరు, వివరాలతో క్రింద గూగుల్ ఫామ్ పూర్తిచేసి సెప్టెంబర్ 10 వ తేదీలోగా పంపండి.**

https://docs.google.com/forms/d/e/1FAIpQLSfFDIRS4YBzsYmsy__xg9nrisO375P1BE-3zN0SpchuVdlw6Q/viewform?usp=sf_link

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు**

**పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్




**అథ ద్వితీయోధ్యాయః - సాంఖ్యయోగః**

**(రెండవ అధ్యాయము - సాంఖ్యయోగము)**

అథ ద్వితీయోధ్యాయః - సాంఖ్యయోగః

(రెండవ అధ్యాయము - సాంఖ్యయోగము)

51,
కర్మజం బుద్ధియుక్తా హి ఫలం త్యక్త్వా మనీషిణః |

జన్మబంధవినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయమ్ || 51 ||

బుద్ధియుక్తాః = సమత్వబుద్ధితో కూడిన

మనీషిణః = వివేకవంతులు

కర్మజమ్ = కర్మములవలన కలిగిన

ఫలమ్ = ఫలమును

త్యక్త్వా = విడిచి

జన్మబన్ధవినిర్ముక్తాః = జన్మమనెడి బంధమునుండి విడువబడిన వారై

అనామయమ్ = దుఃఖరహితమగు

పదమ్ = స్థానమును

గచ్ఛన్తిహి = పొందుచున్నారు గదా!

సమత్వబుద్ధితో గూడిన వివేకవంతులు కర్మముల నొనర్చుచున్నను వాని ఫలమును త్యజించి, జననమరణరూపమను బంధమునుండి విముక్తులై దుఃఖరహితమగు మోక్షపదవిని బొందుచున్నారు.

మనీష యనగా బుద్ధి, ప్రజ్ఞ. ఇవి కలవాడు కర్మఫలములను త్యజించునని యిచట చెప్పబడినది. దీనిని బట్టి కర్మలనాచరించుటకు పూర్వము వివేకము అత్యావశ్యకమని తేలుచున్నది.

కర్మాచరణము రెండు విధములు. ఒకటి పరమార్థదర్శనము నుద్దేశించి కర్మలనాచరించుట. రెండు స్వర్గాదుల నుద్దేశించి కర్మల నాచరించుట. అందు రెండవ విధముగ గర్మల నాచరించినదో నట్టివానికి కార్పణ్యమనెడి దోషము ప్రాప్తించును. కార్పణ్యమనగ నెవడాత్మస్వరూపమును దెలిసికొనక దేహమును విడచునో వాడు కృపణుడు. అట్టివాని ధర్మము కార్పణ్యమనబడును. అట్టి కార్పణ్యదోషాపాదకమగు కర్మ నికృష్టమైనది. కాన పరమార్థ దర్శనము నుద్దేశించియే కర్మల నాచరింపవలయును. అటులాచరించిన దానివలన నంతఃకరణము సత్త్వప్రధానమై పరమార్థ దర్శనము (ఆత్మజ్ఞానము) సంభవింపును. దానివలన బ్రతికియున్న దేహమునందే పుణ్యపాపములను విడచి మోక్షమును పొందును, అనగా జీవన్ముక్తుడగును. కాన పరమార్థ జ్ఞాననిమిత్తము మనస్సును ధారణ చేయవలెను. పరమార్థదర్శనము నుద్దేశించి చేయు కర్మయే యోగమనబడును. అట్టి యోగము నాచరించు వాడే నిపుణుడన బడును. పరమార్థ దర్శనము నుద్దేశించి యోగయుక్తులై కర్మల నాచరింతురేని అట్టి కర్మాచరణము వలన నంతఃకరణము పరిశుద్ధము కాగా జ్ఞానులై కర్మవలన గలిగెడి ఇష్టానిష్టదేహప్రాప్తిరూపమగు ఫలమును బరిత్యజించి సర్వబంధ వినిర్ముక్తులై మోక్షమును బొందుదురని పై మూడు శ్లోకముల వలన చెప్పబడినది.

సమత్వబుద్ధియుక్తులు గనుకనే కర్మజన్యమగు ఫలమును వదలి కేవల మీశ్వరారాధనార్థము కర్మముల నాచరించెడి విద్వాంసులు సత్త్వశుద్ధిద్వారమున తత్త్వమస్యాది వాక్యజన్యమగు నాత్మజ్ఞానము కలవారగుచుండిరి. అట్టివారై జన్మమనెడి బంధముతో నిరవశేషముగ ముక్తులై "పదం' పదనీయము, ఆత్మతత్త్వరూపము, ఆనందరూపము, బ్రహ్మస్వరూపము, అవిద్యాతత్కార్యాత్మక రోగరహితము, భయరహితము నగు మోక్షమనెడి పురుషార్థము నభేదముచే బొందుచుండిరి. కనుకనే వారు ఫలకామనను విడిచి సమత్వబుద్ధితో గర్మల నాచరించుచు, ఆ కర్మల చేతనైన యంతఃకరణ పరిశుద్ధి కలవారై, తత్త్వమస్యాది ప్రమాణజనితాత్మతత్త్వ జ్ఞానముచే నశింపజేయబడిన యజ్ఞాన తత్కార్యములు కలవారై సకలానర్థనివృత్తిపూర్వకముగ పరమానంద ప్రాప్తి రూప మోక్షమనెడి సర్వవ్యాపకమగు నాత్మస్థానమును పొందుచుండిరి. కావున నో యర్జునా! 'యచ్ఛ్రేయ స్స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే' అని చెప్పుట వలన శ్రేయోజిజ్ఞాసువగు నీవును ఇట్టి కర్మయోగము నాచరింపుమని శ్రీకృష్ణపరమాత్మ ప్రవచించినాడు.

'నిమిత్తాపాయే నైమిత్తికస్యా ప్యపాయః' - నిమిత్తము పోయినచో నైమిత్తికము గూడ పోవును. జ్ఞానాగ్నిచే సర్వకర్మలు దహించబడగ తత్ఫలములగు జన్మాదులు కూడ నశించి, దానిచే త్యక్తకర్మఫలములు కలవారగుదురు.

జన్మబంధవినిర్ముక్తాః - జన్మబంధమనగ దేహము. అట్టి దేహము ఉత్తరకాలభావి యనియు, వర్తమానకాలికమనియు రెండువిధములు. ఆ రెంటిలో ఉత్తరకాలికదేహమునకు కారణమగు కర్మము నశించుటచే నా దేహసంబంధము లేనివారును, తాదాత్మ్యభ్రమ లేనందున వర్తమానదేహ సంబంధరహితులును అయి, ఈ లోకమునందు జీవించియుండగనే యాధ్యాత్మికాధిదైవికాధిభౌతికాధి సర్వోపద్రవ రహితము, నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావము, అఖండానందైక రసమునగు పదమును (పరబ్రహ్మమును) పొందుచుండిరి. 'సద్యతే జ్ఞానేన ప్రాప్యత ఇతి పదం' అను వ్యుత్పత్తి ననుసరించి 'పదం' అను శబ్దమునకు పరబ్రహ్మమర్థము. ఈ విషయము విద్వదనుభవవేద్యమని సూచించుటకే శ్లోకమునందు 'హి' అను శబ్దము ప్రయోగింపబడెను.

సారాంశమేమంటే సమత్వబుద్ధితో, ఈశ్వరార్పణము చేసి కర్మలనాచరించిన వారు తాపత్రయములు నశించి, కర్మఫలములంటక పోవుట వలన జన్మరాహిత్యమును పొంది మోక్షమును పొందుదురు.

52,

యదా తే మోహకలిలం బుద్ధి ర్వ్యతితరిష్యతి |

తదా గన్తాసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్య చ || 52 ||

యదా = ఎప్పుడు

తే = నీ యొక్క

బుద్ధిః = బుద్ధి

మోహకలిలమ్ = అజ్ఞానమను మాలిన్యమును

వ్యతితరిష్యతి = దాటగలదో

తదా = అప్పుడు

శ్రోతవ్యస్య = వినదగిన బోధయందును

శ్రుతస్యచ = వినిన బోధయందును

నిర్వేదమ్ = విరక్తిని

గన్తాసి = పొందగలవు.

అర్జునా! నీ బుద్ధి యెపుడు అజ్ఞానమను మాలిన్యమును దాటివేయునో, (తొలగించుకుని పరిశుద్ధమగునో), అపుడిక వినవలసిన దానిని గూర్చియు, వినిన దానిని గూర్చియు నీవు విరక్తిని కలిగియుందువు.

ఇది సాధ్యవస్తువును, అనగా ఆత్మజ్ఞానాన్ని పొందిన వారిని గురించి చెప్పినది. వారికి శ్రవణాదులందు ఆసక్తి వుండదు. కాని సాధకులు మాత్రం శాస్త్రశ్రవణాదులను తప్పక చేయాలి.

యోగానుష్ఠాన జనిత సత్త్వశుద్ధిజా బుద్ధిః కదా ప్రాప్యత అత్యుచ్యతే - యదేతి | యదాయస్మిన్కాలే తే తవ మోహకలిలం మోహాత్మక మవివేకరూపం కాలుష్యం యే నాత్మానాత్మ వివేకబోధం కలుషీకృత్య విషయం ప్రత్యంతఃకరణం ప్రవర్తతే, తే తవ బుద్ధిర్వ్యతి తరిష్యతి వ్యతిక్రమిష్యతి శుద్ధిభావ మాపత్స్యత ఇత్యర్థః | తదా తస్మిన్కాలే గన్తాసి ప్రాప్స్యసి నిర్వేదం వైరాగ్యం శ్రోతవ్యస్య శ్రుతస్య చ తదా శ్రోతవ్యం శ్రుతం చ నిష్ఫలం ప్రతిపద్యత ఇత్యభిప్రాయః ||

యోగానుష్ఠానము వలన నంతఃకరణశుద్ధి జనించును. అట్టి యంతఃకరణ శుద్ధివలన జనించు బుద్ధి (జ్ఞానము) యెపుడు ప్రాప్తమగుననిన దేనిచే నాత్మానాత్మ వివేకజ్ఞానమును కలుషముగ చేసికొని శబ్దస్పర్శరూపరసగంధము లనెడి విషయములను గూర్చి యంతఃకరణము ప్రవర్తించునో అట్టి నీ సంబంధమగు మోహాత్మకమును, నవివేకరూపమునగు కాలుష్యము నెపుడు నీసంబంధమగు బుద్ధి యతిక్రమించునో, అనగా నీబుద్ధి శుద్ధిభావము నెప్పుడు బొందునో ఆ కాలమునందే యాధ్యాత్మికశాస్త్రము కన్న వేరగునదియు, వినదగినదియు, వినినదియు నగు శాస్త్రముల యొక్క వైరాగ్యమును బొందెదవు. ఆధ్యాత్మికశాస్త్రవ్యతిరిక్తమగు శ్రోతవ్యము శ్రుతమునగున దెల్ల నిష్ఫలమగునని అర్థము. (ఎపుడు పూర్వమునందు జెప్పబడిన వివేకము జనించునో అపుడే అనాత్మవిషయమై నిష్ఫలత్వము తోచును.).

ఇంతకాలమునకు సత్త్వశుద్ధి కలుగునను కాలనియమము లేదు. ఏ కాలమునందు నీ యంతఃకరణము 'అహమిదం మమేదం' ఇత్యాద్యజ్ఞానవిలసితము, అతిగహనము, అవివేకాత్మకము నగు కాలుష్యము నతిక్రమించునో, (అనగా రజస్తమోరూపములను విడచి శుద్ధభావమును పొందునో) అట్టి కాలమునందే శ్రోతవ్యము, శ్రుతము నగు కర్మఫలము యొక్క నిర్వేదమును (కర్మఫలమునందు తృష్ణ లేకపోవుట) పొందెదవు.

యోగానుష్ఠానజనిత సత్త్వశుద్ధిజన్యము, వైరాగ్యము మొదలగు సాధనములతో గూడినదియు, నిత్యానిత్యవస్తువివేకరూపము, జ్ఞానాధికారసంపాదకము అగు బుద్ధిని నీవెప్పుడు బొందెదవో అట్టి సమయమున నీ బుద్ధి చిత్తశుద్ధి వలన యవివేకరూపమగు కాలుష్యము నతిక్రమింప గలదు. ఆ సమయమున శ్రోతవ్యము, శ్రుతమునగు కర్మఫలము యొక్క వైరాగ్యమును పొందెదవు.

53,

శ్రుతివిప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా |

సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి || 53 ||

శ్రుతివిప్రతిపన్నా = నానావిధవచనములను వినుటవలన విచలితమైన

తే = నీయొక్క

బుద్ధిః = బుద్ధి

యదా = ఎప్పుడైతే

సమాధౌ = పరమాత్మ యందు

నిశ్చలా = నిశ్చలముగా

అచలా = స్థిరముగా

స్థాస్యతి = నిలుచునో

తదా = అప్పుడే

యోగమ్ = యోగమును (భగవత్సాక్షాత్కారమును)

అవాప్స్యసి = (నీవు) పొందగలవు.

నానా విధములైన మాటలను వినుట వలన విచలితమైన (అయోమయమునకు గురియైన) నీ బుద్ధి పరమాత్మ యందు నిశ్చలముగా, స్థిరముగా ఉన్నప్పుడే నీవు ఈ యోగమును పొందగలవు. అనగా నీకు ఆత్మసాక్షాత్కారము కలుగును.

వేదములందు 'ఈ ఫలమునకై ఈ కర్మను జేయుము' - అని యీ ప్రకారముగ జెప్పబడిన అర్థవాదరూపములైన వాక్యము లనేకములను వినుట వలన బుద్ధి ఒకదానియందును స్థిరత్వమును బొందక కలత జెందియుండును. అట్టి బుద్ధి యెపుడు వానిని త్యజించి, తత్త్వవిచారణచే అజ్ఞానమాలిన్యమును దాటి, ఇహలోక పరలోక భోగాదులందు ఆసక్తిని వదలి, పరమాత్మ ధ్యానమందే స్థిరముగ నెలకొని యుండునో, అపుడే మనుజుడు ఆత్మసాక్షాత్కారమును (జీవన్ముక్తిని) బొందగలడు. అట్టి స్థితియే 'యోగ'మని జెప్పబడినది. ఇచట యోగశబ్దమునకు జీవాత్మ పరమాత్మల కలయిక అని యర్థము.

మోహమనగా ఇష్టవియోగ, ఇష్టసంయోగ పరితాపము వలన కలిగెడి చిత్తవైకల్యము. ఆ చిత్తవైకల్యమే బుద్ధిగతమగు కాలుష్యము. అట్టి మోహకాలుష్యమును ఎపుడు నీ బుద్ధి యతిక్రమించునో (అనగా నీ బుద్ధి యెపుడు ప్రసన్నమగునో) అట్టి సమయమునందే వినదగిన శాస్త్రభాగము యొక్కయు, వినిన శాస్త్రభాగము యొక్కయు వైరాగ్యమును పొందగలవు.

బుద్ధి మలినమై యుండ శాస్త్రార్థ మనేక పర్యాయములు గృహీతమైనను స్ఫురింపదు. కాన నపుడు శ్రోతవ్యము, శ్రుతము నగు శాస్త్రార్థము వ్యర్థమగును. అదేవిధమున బుద్ధి పరిశుద్ధమైనచో తత్కాలముననే శాస్త్రార్థమునందు స్ఫురణమగును.

ఋగాదిశ్రుతులచే నొకానొక స్థలమునందు కర్మవిశేషములు, తత్ఫలవిశేషములు, తన్మాహాత్మ్యవిశేషములు చెప్పబడుచున్నవి. మరొక స్థలమునందు ఉపాసనావిశేషములు, తత్ఫలవిశేషములు, తన్మాహాత్మ్యవిశేషములు చెప్పబడుచున్నవి. వేరొక స్థలమునందు సగుణబ్రహ్మము, తన్మాహాత్మ్యము, అట్టి సగుణబ్రహ్మోపాసనాఫలమునకు ఉత్కృష్టత చెప్పబడుచున్నది. మరియొక చోట నిర్గుణబ్రహ్మము, తత్ జ్ఞానము, తన్మాహాత్మ్యము, తత్ఫలప్రాశస్త్యము

చెప్పబడుచున్నవి.  ఇదంతయు వినినవానికి మనసు విచలితమై సంశయాకులమగుచున్నది.  అన్నిటికి ప్రాధాన్యమీయ వలెనా?  లేక సగుణమునకు ప్రాధాన్యమా?  లేక, నిర్గుణమునకా?  లేక రెండింటికీనా? అన్న సందేహములు కలుగుచున్నవి.  అట్టి నీ బుద్ధి ప్రజ్ఞచే సర్వశాస్త్రములను విచారించి, శ్రుతిస్మృతియుక్తి బలము చేతను, గురూపదేశము చేతను 'సర్వే వేదా యత్పద మమనన్తి' అను న్యాయానుసారము సవశాస్త్రములకు నిర్విశేషబ్రహ్మము నందే పరమతాత్పర్యము పర్యవస్థితమని తెలిసికొని, సర్వవిక్షేపములను పరిత్యజించి, 'నిశ్చలా', నిర్విశేషమై, 'సమాధా సమాధీయతేఽ స్మింశ్చిత్తమితి సమాధిః పదం బ్రహ్మ తస్మిన్' - పరబ్రహ్మమునందు తదాకారము చేతనే 'అచలా' చలనహేతువులగు బాహ్యవాసనలు నశించుటచే క్రియాశూన్యమై యెపుడుండునో, అపుడు ప్రజ్ఞాస్థైర్యరూపమగు యోగమును పొందగలవు.

లేక- 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ, సర్వం బ్రహ్మైతదాత్మ్య మిదం సర్వం సద్ధీదం సర్వం తత్త్వమసి, అయమాత్మా బ్రహ్మ త దేత ద్బ్రహ్మపూర్వ మనపర మనన్తర మబాహ్యం, బ్రహ్మై వేదం సర్వం' ఇత్యాది శ్రుతులు సర్వము బ్రహ్మస్వరూపమే యనెడి జ్ఞానమును కలుగజేయును.  అట్టి శ్రుతులచేనైన విశేషజ్ఞానము కలది 'శ్రుతివిప్రతిపన్నా' అని యనంబడును.  'సర్వం బ్రహ్మైవ' అను మొదలగు శ్రుతులచే సంభావితమగు విశేషజ్ఞానము కలదని యర్థము.  కనుకనే 'నిశ్చలా' విక్షేపములు లేనిది.  పరమాప్త వాక్యశ్రవణము చేతగాని, అధిష్టానసందర్శనము చేతనుగాని, సద్బుద్ధికి విప్రతిపత్తి కాని విక్షేపము కాని సంభవింపవు.  కాన నీవిధమున లెస్సగ శ్రవణము చేతను, మననము చేతను సంపన్నమగు నీ బుద్ధి యసంప్రజ్ఞాత సమాధియందు నిర్వాతదీపము వలె కంపము లేనిదై ఎపుడు చిత్తపరిపాకావస్థ యందుండునో, అపుడు నీవు అప్రతిబద్ధమగు జ్ఞానయోగమును పొందగలవు.  అట్టి సమయమున యోగారూఢుడవగుదువని యర్థము.

నానావిధ శాస్త్రశ్రవణములచే నీ బుద్ధి - ఆత్మ నిత్యమా?  అనిత్యమా?  నిత్యమైనను కర్తయా?  అకర్తయా?  అకర్తయైనను ఏకమా?  అనేకమా? అని సంశయగ్రస్తమైనది.  అట్టి బుద్ధి యెపుడసంభావనా విపరీతభావనా తిరస్కారపూర్వకముగ శ్రుతితాత్పర్యవిషయీభూతమగు బ్రహ్మద్వైతమునందు 'నిశ్చలా' కుతర్కములచే నాక్రమింపబడనిదై, నిర్విచికిత్సాపరోక్ష నిశ్చయము కలదై, నిర్వికల్ప ప్రత్యగాత్మ యందు లయవిక్షేపశూన్యమై, స్థిరమై యుండునో అపుడు వివేకప్రజ్ఞను పొందగలవు.  నిశ్చలసమాధిలాభమే బుద్ధిప్రసాదలింగమని భావము.

భగవద్గీతలో శ్రీకృష్ణపరమాత్మ సామాన్య మానవులకు సైతం పూర్తిగా అర్థమయ్యేలా ఎంతో వివరంగా బ్రహ్మజ్ఞానాన్ని బోధించడం జరుగుతోంది.  నిజమే కదా?  మనం ఏమీ తెలియని స్థితిలో వుండి, ఏ ప్రవచనకారుడు ఏమి చెప్పినా పూర్తిగా నమ్మి అదే సత్యమని, ఆచరణీయమని అనుకుంటాము.  అలాగే ఏ గ్రంథం చదివినా, అందులోని విషయాలే ప్రామాణికాలుగా ఎంచి ఆ ప్రకారం ప్రవర్తిద్దామని అనుకుంటాము.  కాని ఒకరు స్వర్గప్రాప్తికి విధిగా ఈ రకమైన కర్మలను ఆచరించండి అని చెబుతారు.  మరొకరు అదంతా సరైనది కాదు, మీరు ఆత్మసాక్షాత్కారం కోసం ఈ రకమైన కర్మల నాచరించండి అని చెబుతారు.  ఒక పుస్తకంలో సగుణోపాసన సరైన మార్గమని వుంటుంది.  మరొక పుస్తకంలో నిర్గుణోపాసన సరైనది అని వుంటుంది.  ఇవన్నీ చదివిన మీదట, సామాన్యునికి నిశ్చలతత్త్వం ఏర్పడడానికి బదులు, అనేక రకాల సందేహాలు ఉత్పన్నమై, చిత్తం వ్యాకులమౌతుంది.  అందుకని పరమాత్మ ఈ విధంగా నీవు వ్యాకులమనస్కుడవు కావద్దు,  నీ బుద్ధిని పరమాత్మ యందే నిశ్చలముగాను స్థిరముగాను వుంచుకో.అప్పుడే నీకు ఆత్మసాక్షాత్కారం లభిస్తుంది అని స్పష్టంగా చెబుతున్నాడు.

54,

అర్జున ఉవాచ:

స్థితప్రజ్ఞస్య కా భాషా సమధిస్థస్య కేశవ |

స్థిత ధీః కిం ప్రభాషేత కిమాసీత వ్రజేత కిమ్  || 54 ||

అర్జున ఉవాచ = అర్జునుడు చెప్పెను.

కేశవ = ఓ కృష్ణా!

సమాధిస్థస్య = సమాధి యందున్న

స్థితప్రజ్ఞస్య = స్థిరబుద్ధి గలవాని యొక్క

భాషా = లక్షణము

కా = ఏది?

స్థితధీః = స్థిరబుద్ధి గలవాడు

కిమ్ = ఏమి

ప్రభాషేత = పలుకును?

కిమ్ = ఏ రీతిగ

అసీత = ఉండును?

కిమ్ = ఎట్లు

వ్రజేత = సంచరించును?

అర్జునుడు అడిగెను - 'ఓ కృష్ణా! సమాధి యందున్న స్థితప్రజ్ఞుడగు జీవన్ముక్తుని యొక్క లక్షణమేమి? అతడెట్లు మాట్లాడును? ఏ రీతిగ నుండును? ఎట్లు సంచరించును?

ఆహా! పరమాత్మ యొక్క లీలను గమనించండి. మనం ఏమి చెయ్యాలో, ఎలా చెయ్యాలో, ఎలా వుండాలో, ఎలా వుండకూడదో తెలియక, అనేక రకాల సందేహాలతో కొట్టుమిట్టాడుతూ అయోమయమైన స్థితిలో వుంటాము. అందుకని మన సందేహాలను నరుని ద్వారా అడిగిస్తున్నాడు. తిరిగి చీకటిని చీల్చుకుని వెలుగు వచ్చేరీతిలో ఆ సందేహాలకు నివృత్తిని బోధిస్తున్నాడు.

కొందఱు వేషధారులు పైకి డాంబికంగా సమాధినిష్ఠలో వున్నట్లు నటిస్తూవుంటారు. మరి నిజంగా సమాధినిష్ఠలో వున్న వారెవరో మనకు ఎలా తెలుస్తుంది?

ఒక వ్యక్తి నిజమైన యోగి అవునో కాదో తెలియడానికి మూడు గుర్తులు పరిశీలించాలి. (1) అతడి వాక్కు. (2) అతడి నివాసం. (3) అతడి నడవడి. ప్రతి వ్యక్తి యొక్క గుణం అతడి క్రియలలో ప్రతిబింబిస్తూనే వుంటుంది. అజ్ఞాని యొక్క ప్రతి కార్యంలోను తమోగుణం, రజోగుణం, అపవిత్రత కనిపిస్తూ వుంటాయి. బ్రహ్మజ్ఞాని యొక్క నిత్యవ్యవహారంలో దైవత్వం, శాంతి, పవిత్రత కనిపిస్తూ వుంటాయి.

స్థితా నిశ్చలాఽ నాం బ్రహ్మాస్మీతి ప్రజ్ఞా యస్య సః స్థితప్రజ్ఞః - నేను బ్రహ్మస్వరూపుడను అనెడి నిశ్చలమగు ప్రజ్ఞ కలవాడు స్థితప్రజ్ఞుడన బడును. అట్టి స్థితప్రజ్ఞుడెటుల భాషణమును సలుపును? (2) అట్టి స్థితప్రజ్ఞుడెట నుండును? (3) అట్టి స్థితప్రజ్ఞుడెటుల ప్రవర్తించును?

శ్రీకృష్ణపరమాత్మ ఏమి చెబుతాడో తెలుసుకుందాము.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

❖❖❖❖❖


Telugu Association Inc.
Sydney Australia
సిడ్నీ తెలుగు వాహిని మూడవ
వాహిని
సాహితీ సదస్సుకు ఆహ్వానం
Telugu Association Inc.
presents
3వ
తెలుగు వాహిని సాహితీ సదస్సు
Saturday 18 Sep 2021
2PM-6 PM
ONLINE ZOOM EVENT
For Program Details
CONTACT
MRS. VIJAYA GOLLAPUDI
VAHINI CONVENOR
0438293687
VAHINI@SYDNEYTELUGU.ORG

# భరతమాతకు అక్షరతిలకం

డాక్టర్ కె.టి.పద్మజ, అమలాపురం



వేదాలలో అతి ప్రాచీనమైన ఋగ్వేదంలో పృధ్వీ సూక్తం, జన్మభూమిని కీర్తిస్తోంది.

"రత్నాకరా ధౌతపదాం హిమాలయ కిరీటినీం

బ్రహ్మ రాజర్షి రత్నాఢ్యాం, వందే భారత మాతరం"

సకల చరాచర ప్రకృతిని ధరించి, భరించే పృధ్వి జననిగా భావించబడింది.

యజుర్వేదం "వయం రాష్ట్రే జాగృయామ" అంటుంది. మనమంతా దేశాభివృద్ధికి జాగరూకులమై ఉండాలి అని చెబుతోంది.

అధర్వణ వేదం"మాతా భూమిః, పుత్రో అహం పృధివ్యాః" అని అంటుంది.ఈ భూమి తల్లి, నేను పుత్రుడను అని అర్థం.

రామాయణంలో శ్రీరాముడు లక్ష్మణుడికి "జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ" అని చెప్పినట్లు తెలుస్తోంది.

ఉత్తర రామాయణంలో

" స్నేహం దయాం చ సౌఖ్యం చ యది వా జానకీ మపి

ఆరాధనాయ లోకస్య ముంచతో నాస్తి మే వ్యథా"

దేశం కోసం నేను స్నేహాన్ని సౌఖ్యాన్నే కాదు, అవసరమైతే సీతను కూడా వదులుకుంటాను అని అర్థం.

వేదాలు,పురాణాలు,ఇతిహాసాల్లో జాతీయ సమైక్యత,దేశభక్తి కథల రూపంలో అంతర్లీనంగా కనిపిస్తుంది.ఇతిహాసాలు మానవ ఆంతరంగిక జీవితానికి సంబంధించిన భావాలను అధికంగా వర్ణించాయి. పురాణాలు భారతదేశ చరిత్ర నిర్మాణానికి ఒక రకమైన గ్రంథాలు అని కొందరి అభిప్రాయం.

సంస్కృత లౌకిక సాహిత్యంలో కాళిదాసు "కుమార సంభవము" గొప్ప దేశభక్తిని ప్రబోధించే కావ్యం.

దేశమును సేవించడాన్ని దేశ భక్తి అంటారు. 'బజ్' ధాతువుకి 'క్తిన్'అనే ప్రత్యయం చేరగా 'భక్తి' అనే రూపం సిద్ధిస్తుంది.

పేట్రియాటిజం అనే మాటకు పర్యాయపదంగా మనం దేశభక్తిని ఉపయోగిస్తున్నాం. కేంబ్రిడ్జ్ నిఘంటువు పేట్రియాటిజంకు "when you love your country and proud of it" అని వివరణ ఇచ్చింది.

సుమారు రెండు వందల సంవత్సరాలు మన దేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ ప్రభుత్వాన్ని పారద్రోలి మనం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాం. తెల్లవారిని మన దేశం నుండి పారద్రోలడానికి ఎన్నో రకాలుగా కష్టపడాల్సి వచ్చింది. అనేక రంగాల ద్వారా వివిధ రూపాల్లో జరిగిన ప్రయత్నంలో సాహిత్యరంగం కీలక పాత్ర పోషించింది.

స్వాతంత్రోద్యమ కాలంలో దేశభక్తి గురించి రాయని కవులు అరుదు.ప్రత్యక్షంగా దేశభక్తిని ప్రభోదించే కవిత్వంలో బ్రిటిష్ పాలన నింద,స్వాతంత్రేచ్ఛ ప్రధానంగా కనిపిస్తాయి.స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన సంఘటనలు,ఉప ఉద్యమాలు కవితా వస్తువులు. జలియన్ వాలాబాగ్ దురంతం, గాంధీజీ,భగత్ సింగ్, ఆజాద్,అల్లూరి సీతారామరాజు వంటి సమరయోధుల త్యాగాలు,వివిధ తిరుగుబాట్లు కవుల కలాలకు పదును పెట్టాయి. సహాయ నిరాకరణ, విదేశీ వస్తు బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, హోమ్ రూల్ వంటి స్వాతంత్రోద్యమంలో భాగమైన ఉద్యమాలను సమర్థిస్తూ కవులు కవిత్వం రాశారు. స్వాతంత్రోద్యమం వందల వేల సంఖ్యలో నాయకులను తయారు చేసింది. జాతీయ స్థాయిలో,ప్రాంతీయ స్థాయిలో నాయకులను ప్రశంసిస్తూ,వారి త్యాగాలు కీర్తిస్తూ కవులందరూ కవిత్వం రాశారు.



మన దేశ ప్రాచీన వైభవం ప్రశంస కూడా ఇందులో భాగమే.శాతవాహనుల నుండి బ్రిటిష్ వారి రాక వరకు మన చారిత్రక వైభవాన్ని కీర్తించారు. ఆ వైభవ స్ఫూర్తితో స్వాతంత్ర సమరంలో పాల్గొనమని పిలుపునిచ్చారు.

స్వాతంత్రానంతరం కొత్తగా వచ్చిన స్వాతంత్రాన్ని స్తుతిస్తూ,నాయకుల త్యాగాలను ప్రశంసిస్తూ, ఆశావహమైన భవిష్యత్తును కాంక్షిస్తూ కవిత్వం రాశారు.

స్వాతంత్రానికి పూర్వం దేశభక్తి కవిత్వంలో, అఖండ భారతమే దర్శనమిస్తుంది. అప్పటి దేశభక్తి అఖండ భారతాన్ని ఉద్దేశించింది.

**" ఏ దేశమేగినా ఎందు కాలిడిన**
**ఏ పీఠమెక్కినా యెవ్వరెదురైన**
**పొగడరా నీ తల్లి భూమి భారతిని**
**నిలుపరా నీ జాతి నిండు గౌరవము**
**లేదురా ఇటువంటి భూదేవి యెందు**
**లేరురా మనవంటి పౌరులింకెందు"**

రాయప్రోలు సుబ్బారావు గారు రాసిన ఈ 'జన్మభూమి' గేయాన్ని అసలు సిసలైన దేశభక్తి గీతంగా భావించే వారు చాలామంది ఉన్నారు.ఈ గేయంలోని శిల్పాన్ని కున్న శక్తి ఇది.

గురజాడ అప్పారావు గారు రాసిన'దేశభక్తి' గేయం మరో కోణంలో కనిపిస్తుంది.

**"దేశమంటే మట్టికాదోయ్**

**దేశమంటే మనుషులోయ్**

**ఒట్టి మాటలు కట్టిపెట్టోయ్**

**గట్టిమేల్ తలపెట్టవోయ్"** అన్నారు.

మనుషుల్ని మనుషులుగా గుర్తిస్తూ వారి బాధ్యతని గుర్తు చేస్తూ ఆలోచనాత్మకంగా సాగిన గేయం ఇది. దేశాభిమానం నాకు కద్దని వట్టి గొప్పలు చెప్పుకోకోయ్ అని ఆడంబరమైన మాటలు కాకుండా,క్రియాశీలకమైన చేతులు కావాలన్నారు.దేశభక్తి కి నిర్వచనం ఇచ్చారు.

ఈ రెండు గేయాలు ఆధునిక తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధిచెందినవి, రెండింటిలోనూ అద్భుతమైన శిల్పం ఉంది.

శ్రీ గుర్రం జాషువా ఖండ కావ్యంలో...

**ప్రమథనాథుని నీరు ద్రావింప జాలి**

**వజ్రాల కొడుకుల బడసినావు**

**నరకాధిపతి గుండె గరిగింప జాలిన**

**వెలది మిన్నల కుగ్గుబెట్టినావు**

**బ్రహ్మయంతటి వాని వణికింప జాలిన**

**మునుల మూపున నిడిమోపినావు**

**అంటినంతన పాపం ముగింపు జాలి**

**తీర్థ కోటుల మున్గిగ తేలినావు**

**ఉర్వి బుట్టకముందె నీవుంటి వేమొ**

**సకల శాస్త్ర పురాణముల్చదివినావు**

**గొనబు సిరి గారు భాగ్యం శాలినివి నీవు**

**భారతాంబమణీ! నమస్కారమమ్మ.**

**అంటూ భారత భూమి ఔన్నత్యాన్ని చాటి చెప్పారు.**

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గేయ రచన ద్వారా..

**"జయ జయ జయ ప్రియ భారత**

**జనయిత్రీ దివ్య ధాత్రి**

**జయ జయ జయ శత సహస్ర**

**నర నారీ హృదయ నేత్రి "**--అంటూ భారతమాతను ఎంతగానో కీర్తించారు.

**"భరతఖండంబు చక్కని పాడియావు**

**హిందువులు లేగదూడలై యేడ్చుచుండ**

**తెల్లవారను గడుసరి గొల్లవారు**

**పితుకుచున్నారు మూతులు బిగియ గట్టి"**

అన్న చిలకమర్తి వారి పద్యం ప్రజల నాలుకలపై నాట్యంచేసింది.స్వేచ్ఛ కోసం ప్రజలు సంఘటితం అయ్యేందుకు తోడ్పడింది.

**"వెన్న పూసా మనసు**

**కన్న తల్లీ ప్రేమ**

**పండంటి మోముపై బ్రహ్మతేజస్సు"**

అన్న **శ్రీ బసవరాజు అప్పారావు** గీతం భరతమాత వైభవాన్ని చూపుతుంది.

**శ్రీ పుండరీకాక్షుడు రాసిన**

**"శ్రీ గాంధినామం మరువాం మరువాం**

సిద్ధము జైలుకు వెరువాం వెరువాం"అనే పాటను ఆనాటి ప్రజలు మంత్రంలా జపించారు.

భారత జాతి పరతంత్ర శృంఖలాలలో కట్టుబడి ఉన్నన్నిరోజులు అస్తిత్వాన్ని కోల్పోయింది, నిస్తేజమైంది. తిరిగి జాతికి పూర్వపు వైభవాన్ని తెచ్చే ప్రయత్నంలో ఎందరో దేశభక్తులు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి స్వాతంత్ర సమరం సాగించారు. పత్రికల ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చినవారు కొందరయితే, తమ గానంతో స్ఫూర్తి కలిగించిన వారు మరికొందరు. తమ రచనల ద్వారా ప్రజల్లో దేశభక్తిని ప్రభోదించే వారు,సాయుధ పోరాటం చేసిన వారు,సత్యాగ్రహ మార్గంలో పయనించిన వారు ఇలా ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు తమ పరిధిలో,తమ వంతు కృషి చేసి దేశ స్వాతంత్ర్య సాధనలో పాలుపంచుకున్నారు.

సత్యం, అహింస ఆయుధాలుగా చేసుకుని మహాత్మా గాంధీ నాయకత్వంలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకిలించారు.

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు తన ఆత్మకథ "నా జీవిత యాత్ర" ముగింపు పేరాలో నేను దేశంలో రాజకీయంగా జరిగిన పోరాటాలలో ఎలా పాల్గొని ఏ ఏ మార్గాలలో సేవ చేశానో, దానికి మనోవాక్కాయాల ప్రయత్నించానో, పుట్టింది బీదల ఇళ్లలోను,పెరిగింది అక్కడే అయినా, ప్రజల నుంచి లాయరుగా సంపాదించిన లక్షలాది ధనం తిరిగి ప్రజల సుఖ సంతోషాలను ఆశిస్తూ, దేశ మాత దాస్య శృంఖలాలను ఛేదించి, ఆమెను సంపూర్ణ స్వతంత్ర వాయువుల్లో ఉయ్యాల ఊగించాలనే తలంపుతో రాజకీయ సమరంలో నిస్వార్థంగా ఖర్చుపెట్టి, మళ్ళీ ఎలా ఏమీ లేని వాడిని అయ్యానో గ్రహించే ఉంటారు." అన్నారు.ఇటువంటి నిస్వార్థ పరులను స్ఫూర్తిగా తీసుకుని,దేశానికి సేవ చేయడం దేశభక్తిలో భాగమే.

శ్రీ బూర్గుల సామాన్యులలో సామాన్యుడు. మంత్రులలో యుగంధరుడు.ఎంత లోకజ్ఞానం కలవాడో అంత ఆత్మ తత్వజ్ఞుడు.అందుకే వారిని కీర్తించిన తిరునగరి

**కాల గర్భాన ఎందరో కలిసి పోవ**

**కొందరే కీర్తి కాయాలై ఉందురెపుడు**

**అవనిపై సూర్యచంద్రులున్నంత వరకు**

**బూర్గులా! నిలిచి యుండెదవో మహాత్మ!**

అన్నారు.

ఆంధ్ర పౌరుషాన్ని రగిలిస్తూ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రవచించిన

**"గోదావరీ పావనోదార వాఃపూర**

**మఖిలభారతము మాదన్న నాడు-"**

అనే ఖండిక విశ్వనాథ వారి గాఢమైన దేశభక్తిని వ్యాఖ్యానిస్తోంది.



సుప్రసిద్ధ విమర్శకులు శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి తమ ఆంధ్రాభిమానాన్ని ఆటవెలది రూపంలో ఆవిష్కరించారు.

**"ఆంధ్ర భాష యమృత మాంధ్రక్షరములు**

**మురువులొలుకు గుండ్ర ముత్తియములు**

**ఆంధ్ర దేశ మాయురారోగ్య వర్ధకం**

**బాంధ్రజాతి నీతి ననుసరించు"**

తెలుగుదనం పై తనకు గల మక్కువను శ్రీ దాశరథి నేటి తరానికి అందించిన తీరు పరమ శ్లాఘనీయం.

**" తెలుగు వారి యిల్లె తెలుగుదేశం బౌను**

**తెలుగు వాణి అచట పలుకుచుండు**

**పంచదార కన్న పనస తొనల కన్న**

**తేనె కన్న మనకు తెలుగు మిన్న"**

శ్రీ ఆరుద్ర "తేనెకన్న మధురం రా మన తెలుగు, తెలుగుదనం మా కంటి వెలుగు" అనే పల్లవితో రచించిన గీతం ఆంధ్ర ప్రశస్తికి అద్దంపడుతోంది.

**"తెలుగుగడ్డ పోతుగడ్డ ఎంత పచ్చన! మా**

**తెలుగు గుండెలో స్నేహము ఎంత వెచ్చిన!**

**మన పొలాల శాంతి పులుగు ఎంత తెల్లన! మన తరతరాల కథను పాడుచుండె ఝుల్లన!**

తెలుగు భూమి పై జన్మించి ఖ్యాతి గాంచిన యుగంధర మంత్రి, విద్యానాథుడు మొదలైన మహనీయుల మార్గాన్ని అనుసరించి జాతిని అభ్యుదయ మార్గం లో నడుపుకోవాలని సమాజానికి శ్రీ నూతలపాటి వెంకటరత్నం ఇచ్చిన సందేశం తప్పక గ్రహించాలి.

**ఢిల్లీ సుల్తానును డీల్పడజేసిన**

**ఆ యుగంధర మంత్రికి నంజలించి**

**కాకతి రుద్రుని కథ కావ్యముగ దీర్చి**

**నట్టి విద్యానాథుడు నభినుతించి**

**కాళిదాసునకేని కతన కీర్తి ఘటిల్లి**

**ఆ మల్లినాథున కంజలించి**

**కృష్ణరాయల జయకేతన మెగిరించి**

**నట్టి  తిమ్మరుసయ్య నభినుతించి**

**బ్రహ్మనాయని సద్ధర్మ పథము దలచి**

**రెడ్డిరాజుల పాలన రీతు లెరిగి**

**సోమనాద్రి పరాక్రమ శోభ పెంచి**

**నడుపుకొనుడయ్య జాతిని నవ్య ఫణితి.**

తెలుగు జాతి ప్రాభవాన్ని వైభవాన్ని ప్రస్తుతించిన నూతలపాటి దేశభక్తి ప్రశంసనీయమైనది.

ఆధునిక అభ్యుదయ కవి అద్దేపల్లి రామ్మోహన్ రావు తెలుగు నేలకు చేసిన వందనం ఈ సందర్భంలో తప్పక చెప్పుకోవాలి.

**తెలుగు వీరుల రక్తధారలు**

**కణములందున దాచుకుంటూ**

**అరుణ రాగము ప్రజలకిచ్చే**

**తెలుగు నేలకు వందనం.**

కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి గారు **"పరమపావనంబు పంచ జకారంబు"** అని అన్నారు. జనని, జనకుడు, జన్మభూమి, జాతీయ పతాకం,జాహ్నవి అనేవి పంచ జకారాలు. జన్మభూమిని మాతృమూర్తి తో సమానంగా ఆరాధించడం భారతీయ సాంప్రదాయమని పేర్కొన్నారు.

**దేశ సేవ కన్న దేవతార్చన లేదు**

**స్వార్థపరత కన్న చావు లేదు**

**సానుభూతి కన్న స్వర్గమ్ము లేదు**

లలిత సుగుణ జాల! తెలుగు బాల!-- అని కరుణశ్రీ తెలుగు బాల శతకం ద్వారా పసిపిల్లలకు ఉగ్గుపాలతోనే దేశ భక్తిని రంగరించి చెప్పడం మరింత ప్రయోజనం అని భావించారు.

అలాగే శ్రీ టేకుమళ్ళ కామేశ్వర రావు అన్న మాటలు ఈ సందర్భంలో పేర్కొనాలి.

**"మాతృ దేశము కంటె**

**మరి దైవతము లేదు**

**దేశభక్తుని కంటె**

**దివ్య భక్తుడు లేడు".** అని తన దేశభక్తిని చాటుకున్నారు

శ్రీ వెంకట పార్వతీశ కవులు "పరమార్థ నిధియైన భారత భూమి పైసకు కొఱగాక పాడగుచుండ", "పరమధామంబైన భారత భూమి బానిసతనములోబడి క్రుంగుచుండ", "ఆర్య సంతతివారు కాలంబు గడుపుట తగునె" అని హెచ్చరించారు.

శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణ గారి రచన తెలుగు నేల 162 చరణాలు కలిగిన ఈ పాటలో ఒక్కొక్క చరణం, ఒక్కొక్క పదం ఫిరంగి గుండు కంటే శక్తివంతంగా బ్రిటిష్ ప్రభుత్వ గుండెలకు తగిలింది.లక్షలాది ప్రజలను స్వాతంత్ర సమరయోధులుగా తీర్చిదిద్దింది.

**"పన్నెండు దేశాలు పండుచున్నాగాని**

**పట్టెడన్నమే లోపమండి**

**ఉప్పు ముట్టుకుంటే దోషమండి**

**నోట మట్టి కొట్టి పోతాడండి**

**అయ్యో కుక్కలతో పోరాడి**

**కూడు తింటామండి !మాకొద్దీ తెల్ల దొరతనము..**

ఇలా సాగే ఈ పాటలో ఒక్కో మాట దొరల పాలనను నిందించే విధంగా,ప్రజలలో ఆవేశం కలిగించే లా ఈపాట ఉంటుంది.
శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి గొప్ప దేశ భక్తులు వీరు రచించిన

**" వీరగంధము తెచ్చినారము**

**వీరుడెవ్వడో తెల్పుడీ**

**పూసిపోదుము మెడను వైతుము**

**పూలదండలు భక్తితో "**

అనే గేయం ఆంధ్రదేశమంతా మారుమ్రోగింది. **"కొల్లాయిగట్టితేనేమి మా గాంధీ"** అనే గేయంతో శ్రీ బసవరాజు అప్పారావు గారు జాతీయోద్యమానికి ఎంతో చైతన్యాన్ని కలిగించారు.
జాతీయోద్యమ కవిత్వంలో మాతృ స్తుతి, దేశ స్తుతి ఒక భాగం.ప్రజలలో దేశాభిమానం కలిగించడానికి దేశ వైభవాన్ని కీర్తించాలి.' జన్మభూమి' అనే భావం కలుగచేయడానికి కవిత్వం తోడ్పడింది.


**"నా మాతృదేశమా నా ప్రాణప్రదము**

**నా నాకలోకమా! నా తపఃఫలము**

**నా ప్రాణముల కన్న నా మేను కన్న**

**నతి గాఢముగ నిన్ను నాత్మ ప్రేమించు"**

అంటూ శ్రీ మంగిపూడి 1911 లో' భరతమాత' అనే ఖండికను రాసారు.
శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలు దేశంలో ఎంతగానో వ్యాప్తి చెందాయి.1905లో ఆయన" Blessed am I that I am born to this land and that I had the luck to you love her". ధర్మ సంగీత శిక్షణతో "జన గణ మన అధినాయక జయహే భారత భాగ్య విధాత .......! " అన్న గీతం లో భారతదేశ వైభవాన్ని, నదులను, పర్వతాలను స్మరించారు.



**సూర్యుని వెలుతురుల్ సోకునందాక ఓడల జెండాలు ఆడునందాక అందాక గల ఈ అనంతభూతలిని మన భూమి వంటి చల్లని తల్లి లేదు** అన్న రాయప్రోలు సుబ్బారావు గారి గేయాలు

టెన్నిసన్ రాసిన 'National song' లో

'There is no land like England
Wherever the light of the day'

అనే భావానికి ప్రతిబింబంగా ఉంది.

జాతి పునరుజ్జీవనానికి దేశభక్తి ఎంత అవసరమో మానవత్వం కూడా అంతే అవసరం. మన వేదం నాలుగు అక్షరాలలో ఇచ్చే సందేశం ఇదే.

**"మనుర్భవ"అంటే మనిషివి కమ్మని అర్థం.**

**మానవత్వాన్ని నింపుకుని మనిషిగా జీవిస్తే అదే దేశ సేవ - అదే దేశభక్తి.**

కవిత్వం సమాజాన్ని ప్రేరేపిస్తుంది. చైతన్య పరుస్తుంది, ఉద్రేకపరుస్తుంది. ప్రజలకు దిశానిర్దేశం చేయడానికి చక్కగా ఉపయోగపడుతుంది. జాతీయోద్యమ కాలంలో వెలువడిన విస్తృతమైన దేశభక్తి కవిత్వం ఈ లక్ష్యాన్ని సంపూర్ణంగా నెరవేర్చింది.

మాతృదేశ సేవ కోసం తమ దేశభక్తి పూరిత కవితా పుష్పాలను సమర్పించి, వివిధ కవుల మ్రోగించిన రణభేరిని విని ప్రతి భారతీయుడు కవికోకిల లాగా

**"నీచపు దాస్యవృత్తి మనేరని శూరత మాతృదేశ సే**
**వాచరణమ్ముునం దసువులర్పణ జేసిన వారి పార్థివ**
**శ్రీ చెలువారు చోట తదసృగ్రుచులస్ వికసించి, వాసనల్**
**వీచుచు రాలిపోవగవలెన్ తదుదాత్త సమాధిమృతికన్** "--అని భావిస్తే మానవ జన్మ సార్థకమవుతుంది.

ఇలా ఎందరో స్వాతంత్రం కోసం అక్షరాలా పరితపించారు.భరతమాతకు అక్షరతిలకం దిద్దారు.ప్రజలలో దేశభక్తిని కలిగించి, సమైక్య పరిచి,కర్తవ్యాన్ని బోధించిన, కార్యోన్ముఖులను చేశారు.

❖❖❖❖❖




❖❖❖❖❖

## ఉద్యోగం.... వరమా?..

శ్రీమతి షామీరు జానకీ దేవి, హైద్రాబాద్

ఆ రోజంతా మనసు ఏదోలా ఉంది రమణికి... బ్యాంక్ నుంచి రాగానే ఏమిటీ జీవితం అనిపించింది... రిటైరయిన భర్త రమేష్ ఇంట్లోనే వుంటున్నాడు... తనకు మాత్రం బ్యాంక్ కు వెళ్ళాలంటే, పని చేయాలంటే ఎలానో వుంది... తను కూడా ఎప్పుడెప్పుడు రిటైర్ అవుతానా అని ఎదురుచూస్తూ ఉంటుంది... ఇంటికి బయలు దేరే సమయంలో బాస్ పిలుస్తాడు... ఏదో పని అప్పజెప్తాడు... ఏమీ చెయ్యలేని పరిస్థితి...

గతంలో ఒకసారి సినిమాకు వెళ్ళాలని అనుకున్నారు... తను ఇంటికి వెళ్ళటం ఆలస్యమవుతుందని, పిల్లల్ని తీసుకుని, తనకు బాక్స్ లో చపాతీలు పెట్టుకుని, బ్యాంకుకు వచ్చాడు రమేష్... బయట రోడ్డు మీద కార్ పార్కింగ్ లేదు... ఆ సమయంలోనే డి జి ఎమ్ రమ్మంటే, తను హెడ్డాఫీసుకు వెళ్ళింది... ఒక డిపార్ట్మెంటల్ హెడ్ గా ఎన్నో బాధ్యతలు... ఇటు భర్తని, పిల్లల్ని చూస్తే పాపం అనిపిస్తుంది... అలా గబగబా పని ముగించుకుని, పరుగున వచ్చి, కారులో కూర్చుంది... వెళ్ళేసరికి సినిమా మొదలయింది... ఇటు పిల్లలతో సాధింపు, అటు భర్తతో చీవాట్లు... మౌనంగా భరించింది...

"నేను త్వరగా పోవాలని గట్టిగా చెప్పలేవా?.." అరుస్తున్నట్లుగానే అంటున్నాడు రమేష్...

అదేమిటో తనకు, ఎవరితోనూ 'నో' చెప్పటం రాదు... సరే ఇప్పుడు వాదన ఎందుకని చపాతి తింటూ కూర్చుంది... ఆ రోజు అలా గడిచింది...

ఆఫీసు పని మీద ముంబై వెళ్ళిరావాలి... పొద్దున్నే వెళ్ళి, సాయంత్రం రావాలి... అది తలుచుకుంటేనే చిరాగ్గా వుంది... అసలు ఫ్లైట్ జర్నీ అంటేనే చిరాకు పుడుతోంది... గంటలు, గంటలు వెయిటింగ్... రెండు గంటలు ముందుగా వెళ్ళాలి... ఆ ఫ్లైట్ లో తిండి తనకు నచ్చదు... ఇన్ని రకాలుగా అడ్జస్టవ్వాలి...

తెల్లవారు ఝామున నాలుగింటికి లేచింది... ఒక గంటలో రెడీ అయి బయలుదేరాలి... ఫ్లైట్ 8.00 గంటలకు... క్యాబ్ బుక్ చేసుకుని ఏదో ఆలోచిస్తూ కొంచెం ఆలస్యంగా బయలుదేరింది... ఈ బాధ్యతల నుండి విముక్తి ఎప్పుడో అనుకుంటూ కారులో కూర్చుంది... భగవంతుడు మనకు ఇష్టంలేదు అనుకుంటూ ఏదైనా ఒక పని చేస్తే, దాని పలితం కూడా అలాగే ఇస్తాడేమో...

ఎయిర్ పోర్టుకు వెళ్ళే సరికి అప్పుడే కౌంటరు క్లోజ్ చేసారు... వెళ్ళి ఎంత బ్రతిమిలాడినా వాళ్ళు వినలేదు... ఏమి చేయాలో తెలియటంలేదు... 10 గంటలకు ముంబైలో మీటింగ్ అటెండ్ అవ్వాలి... ఒక వేళ వెళ్ళలేకపోతే జనరల్ మేనేజరుకు, మేనేజింగ్ డైరెక్టర్ కు ఎక్స్-ప్లనేషన్ ఇచ్చుకోవాలి... తనకేమో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు... బయట కౌంటర్ వద్దకు వెళ్ళి తరువాత ఫ్లైట్ ఎప్పుడు అని అడిగింది... 9 గంటలకు అని చెప్పారు... వెంటనే తన దగ్గర వున్న డెబిట్ కార్డ్ తో స్పైస్ జెట్ టికెట్ తీసుకుంది... అక్కడే ఎయిర్ పోర్ట్ లో కూర్చుని మీటింగ్ అటెండ్ అవగలనా అనుకుంటూ అంతకు ముందు వరకున్న లెతర్జీని అంతా మర్చిపోయి తక్షణ కర్తవ్యం ఏమిటా అనుకుంటూ వుంది...

ఇంతలో ఫ్లైట్ చెకిన్ కు రెడీ అవమని అనౌన్స్ చేయగానే, అందరికంటే ముందు క్యూలో నిల్చుని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని ఫ్లైట్ లోకెళ్ళి తన సీటులో కూర్చుంది... ముంబైలో దిగి క్యాబ్ బుక్ చేసుకుని అక్కడి హెడ్డాఫీసుకు వెళ్ళింది... అప్పుడు 11.00 గంటలవుతోంది... అందరు అప్పుడే లోనికి వస్తున్నారు... ఎవరో తరుముతున్నట్లుగా వెళ్ళి, తనకు కేటాయించిన సీట్లో కూర్చుంది..

ఆహ్! ఇది కదా ఆనందం అంటే... ఎవరితో మాట పడకుండా ఉండటమే కదా, సగటు భారత ఉద్యోగిని కోరుకునేది... ఈ చిన్న సవరింపేనేమో... మనసులోనే గాఢంగా ఊపిరి తీసుకునేట్లు చేసింది రమణిని...

❖❖❖❖❖

ACHIY HOMES
Your Happiness is Our Satisfaction BL No. 323075C
HIA 0431081640
www.achiyhomes.com.au Email: info@achiyhomes.com.au
Custom Built Homes
Dual Occupancy/Duplex
House & Granny Flat
Granny Flat
Knock Down & Re-Build

❖❖❖❖❖

## జయహో భారత్ జావెలిన్ వీరా! నీరజ్ ఛోప్రా!




జంకు, గొంకు లేక జావెలిన్ విసురుటలోని నైపుణ్యం

పిన్నప్రాయంలోనే బంగారు పతకం వరించినా, ఏమాత్రం భావోద్వేగానికి లోనవ్వక పరిపక్వతనొందిన స్థిత ప్రజ్ఞత్వం,

రెపరెపలాడే మువ్వన్నెల భారతీయ పతాకం జనగణమన జాతీయగీతంతో, ప్రపంచంలోని భారతీయులంతా విజయకేతనంతో 75 వసంతాల

స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకుంటున్న తరుణాన

మరపురాని విలువైన కానుక భారతమాతకు అందించిన నీరజ్ ఛోప్రా జయహో జయహో!!!

**శ్రీమతి విజయ గొల్లపూడి**

మన నీరజ్ చోప్రా సాధించే స్వర్ణ పతకం, ఆ /

యన వీర భారతావనికి తెచ్చె నవావరణాభరణం,/

తన ధీరత్వం తో చూపె సుపర్ణ ధైర్య విలాసం ,/

ఘన సంపత్కరం భారత ఒలింపిక్స్ యాత్ర సంపూర్ణము.

**శ్రీమతి ఉషా శ్రీదేవి శ్రీధర**


❖❖❖❖❖

# 'అమ్మ' భాషతో నేను

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ

ఒక్కసారిగా ఎవరో నన్ను గట్టిగా కొట్టిన భావన
పేగు బంధాన్ని విడదీసి వెలుతురులోకి నను లాగారు.
అంతవరకు కనులు మూసుకుని గువ్వలా ఒదిగిన నాకు
వెచ్చ వెచ్చగా తగిలే స్పర్శ మాయమైపోయింది.
నా చుట్టూ ఏవో ఏవో అర్థం కాని మాటలు, నవ్వులు
కనులు తెరవాలంటే ఆదుర్దా, భయం
అదే గొంతు, నాకు జీవితాన్నిచ్చిన తీయనైన గొంతు.
తెరిచి తెరవక అరమోడ్పు కనులతో చూసిన ఆ క్షణం
చిరునవ్వులు చిందిస్తూ నా లేలేత ముంగురులని నిమురుతున్న అందమైన దేవత అమ్మ!
ఆనందంతో చూడగానే ఏడ్చేసాను.
నన్ను గుండెలకు హత్తుకోగానే అదే స్పర్శ నాకు ధైర్యాన్నిచ్చింది.
బుడిబుడి అడుగులు వేస్తూ అమ్మ అనగానే మురిసిపోయిందా తల్లి.
'అ' అమ్మ చేతిలో పలక, బలపం చేత పట్టించి నాన్నగారు దిద్దించిన అక్షరమాలలు
పదములుగా పెనవేసుకుని, వాక్యాలుగా వాచకంతో నా అనుబంధం
భాషతో భావాలు బంధాలుగా మారి కాగితం, కలం అందుకుని
పదాల జిగిబిగి నను ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే
సాహిత్యంలో ముత్యాలు, రతనాలు, వజ్రాలు ఏరుకోవాలనే నా తాపత్రయం
పుస్తకాల పురుగునై తెలుగు భాషాప్రవాహంలో మునుగుతూ, తేలుతూ
సాహిత్యపుటంచులను తాకుతూ, తెలుగు శబ్దరత్నాలను, తేటతెనుగు పదాలను శోధిస్తూ
సముద్రపు లోతుకు వెళ్లి తెలుగువెలుగుల కాంతులను విరజిమ్మిన
కవుల, రచయితల భాషాపటిమను చూసి పరవశమొందితిని.
మళ్ళీ అదే దెబ్బ, అమ్మ నను వదిలి, భువినుంచి, దివికేగినపుడు
తనులేని వెలితిని తట్టుకోగలనా? అని అంతరాత్మతో విభేదించినపుడు
తను వదిలిన కథా రచనల, కవిత, గాన మంజరుల జ్ఞాపకాల అలలతో
సప్తసముద్రాలు దాటినా అనుక్షణం అమ్మను మనసులో శాశ్వతంగా నిలుపుకుంటూ
అక్షరమే శ్వాసగా, భావమే ఊపిరిగా నాలో మెదిలే ఆలోచనలే వ్రాతలుగా పదబంధాలు నను చుట్టివేసాయి.
అమ్మ లాలిత్యం, తెలుగు భాష సాహిత్యం తుదిక్షణం వరకు నను ముందుకు నడిపించే ఆయుధాలు.

❖❖❖❖❖


తెలుగు బడి
Telugu Association Inc Sydney
Telugu Language School, Telugu Badi
An initiative of Telugu Association Inc.
Telugu Association Inc.
JOIN
TELUGU BADI
For Enrolment forms visit
Term Starting from Sunday 31 Jan 2021
www.sydneytelugubadi.org
Email: school@sydneytelugu.org
COVID SAFE PLAN
Telugu School Locations
Strathfield South
Kellyville
Wentworthville
Eastwood
Quakers Hill
Online Classes
TEACH YOUR CHILD TELUGU
SUNDAY CLASSES 10AM-12 PM
NSW Community Language Certified Teachers
+150 Students
+6 Locations
Locally Developed New Curricullum
Early Stage 1
Early Stage 2
Level 1
Level 2
Level 3
Co-Curricular Activities
Operated in Association with
NSW Federation of Community Languages
NSW Department of Education
Department of Social Service
Made with PosterMyWall.com

❖❖❖❖❖


Sweet UTSAV
Sweet UTSAV
When Only The Best Will Do
6/17 Brumby Street, Seven Hills, NSW, 2147 Tel: (02) 8608 7146 Mob: 0450 740 277

❖❖❖❖❖

# కరోనాకాలం

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

'అక్కా.............'

'ఊఁ...............'

'అక్కా.............'

'ఊఁ...............'

'అక్కా..........'

'ఏమిటో చెప్పు చంపక.'

'నేను ఇవాళ ఊరెళ్ళిపోతాను.'

'అలాగే.'

'అదేమిటక్కా, ఊరెళిపోతానంటే ఉండమని ఒక మాటనకుండా 'అలాగే' అంటావు? నేనంటే కొంచెం కూడా ప్రేమ లేదు నీకు.' అంది ఉక్రోషంగా సునంద.

మాంఛి నిద్రలో వున్న ప్రశాంతికి దెబ్బకి నిద్రమత్తంతా వదిలి టైము చూసింది. ఆదివారం ఉదయం ఆరు గంటలయింది.

'పొద్దున్నే ఏమిటే నీ గోల? ఆదివారం పూటైనా స్తిమితంగా పడుకోనివ్వవా? ఊరెళ్ళడమేమిటి? పైగా ఉండమనలేదని ఈ దెప్పుళ్ళేమిటి? నేనేమన్నా వెళ్ళమన్నానా? పెళ్ళి కుదిరిందని సంతోషంగా నన్ను, పిల్లల్ని, బావని స్వయంగా పిలవడానికి వచ్చావు గదే.............? పదిహేను రోజులుంటానంటివిగా...........? మా మరిదిగారితో ఫోన్లో మాట్లాడుకోడానికి ఆ చివరిగదిలోకెళ్ళి మాటాడుకో. మేమెవరం రాములే.'

'ఫో ......... అక్కా............అదేం కాదు........... నిన్న పనమ్మాయి రాకపోతే నేనే కారణమా? నేనేదో అన్నాననీ, కోపం వచ్చి నా వల్లే పని మానేసిందన్నావుగా? నాకన్నా పనమ్మాయే ఎక్కువన్నావుగా.............?'

'ఓ! అదా నీ బాధా? అవునే. అందరికన్నా నాకు పనమ్మాయే ఎక్కువ. జీవితంలో సగభాగం పనివాళ్ళతోనే అవసరాలుంటాయి. వాళ్ళతో అనవసరంగా గొడవ పెట్టుకుంటే మన పన్లు జరగవు. పనమ్మాయి మానేస్తే ఇంటిపనంతా నేనే చేసుకోవాలి. అది ప్రతి ఇల్లాలి బాధ్యత. ఇంటో అందరికీ ఎవరి పన్లు వాళ్ళకుంటాయి. అందుకని నే చేసుకోలేకపోతే ఎవరూ నాకు సాయం చేయలేదని ఎవర్నీ నిందించలేను కదా! కనీసం ఎక్కడి వస్తువు అక్కడ పెట్టి ఎవరి పన్లు వాళ్ళు చేసుకుని సహకరిస్తే చాలు. కాని, నా కొడుకులిద్దరూ చిన్నపిల్లలు. వాళ్ళ ఆలనా పాలనా నేనే చూడాలి. ఇద్దరికీ స్నానాలు చేయించి, డ్రస్సులేసి, టిఫిన్ పెట్టి లంచ్‌బాక్సులు రెడీ చేసి, స్కూలుకి పంపాలి. మీ బావకి టిఫిన్ పెట్టి లంచ్‌బాక్సు ఇవ్వాలి. పొద్దున్నే ఊపిరి సలపనంత పనుంటుంది. పనమ్మాయి రాలేదనుకో, ఆ రోజు ఇల్లంతా చెత్తగా వుంటుంది.

ఇల్లు శుభ్రంగా లేకపోతేనూ, వస్తువు కనబడక పోతేనూ మీ బావ నా మీదరుస్తారు. తరవాత కోపంతో నేనరుస్తాను. అసలే ఇల్లు పీకి పందిరేసే నా పిల్లల మీద ఆ కోపం చూపిస్తే, వాళ్ళు ఆరున్నొక్కరాగాలాపన చేస్తారు. ఇల్లలా వున్న పరిస్తితిలో సరిగ్గా అదే టైముకి ఇంటికెవరన్నా వస్తే చచ్చేంత సిగ్గేస్తుంది. ఈవిడిల్లు నీటుగా పెట్టుకోదని నన్నే అనుకుంటారు. 'ఇల్లు చూసి ఇల్లాలిని చూడు' అంటూ పాతకాలంవాళ్ళు సామెత చెబుతారు గానీ, దానికి కారణాలు, పర్యవసానాలు ఎవరికీ అక్కర్లేదు. ఇరవైనాలుగు గంటలూ నడుం పడిపోయేలా ఎంత సర్దినా, పిల్లలూ, మొగుడూ ఎక్కడి వస్తువు అక్కడ పెట్టకుండా, అది కనబడకపోతే ఎదురు మళ్ళీ నన్నే అంటారు. ఒంట్లో బాగుండకపోయినా....చేసి చేసి అలిసిపోయి, కాసేపు పడుకున్నా ఎవరికీ అక్కర్లేదు. ఇల్లు నీటుగా లేదని.........వంట బాగా లేదని.......మొగుడనే మగాడు కూడా భార్యనే తిడతాడు. అసలే ఒక పనమ్మాయి మానేస్తే మరో పనమ్మాయి కుదరదు. ఒకవేళ కుదిరినా జీతం ఎక్కువడుగుతారు. పనీ సరిగా చెయ్యరు. పొరబాటునెక్కడన్నా పదో, పరకో డబ్బులు పెడితే కాజేస్తారు.' అంది అక్క ప్రశాంతి.

'ఇంతకీ ఈ పురాణమంతా నాకెందుకు చెబుతున్నావు? మీ పనమ్మాయి రాకపోతే నాదా తప్పు?'

'నీ హెయిర్‌క్లిప్ కనబడకపోతే తొందరపడి పనమ్మాయి తీసిందనుకుని ఆ అమ్మాయి మీద గట్టిగా అరవడం తప్పు కాదా? మంచం కింద పడితే పనమ్మాయినన్నావు. ఆ అమ్మాయేమో 'మీ చెల్లిగారు నామీద దొంగతనం అంటగట్టారమ్మా. ఇలా అయితే నే చెయ్యనంటూ కోపంగా పోయింది. నేను పన్లో ఉన్నానని, ఇల్లూడుస్తుంటే దగ్గరుండి చూడమంటే........అక్కడ తుక్కుంది.....ఆమూల తుడు..........మంచం కింద తుడు......' అంటే వాళ్ళకీ కోపం వస్తుంది. అనేకమంది పనివాళ్ళలో అదివరకూ ఇలాగే చెప్పీ, చెప్పీ విసుగొచ్చింది. చీపురూ, చేటా హాల్లో మధ్యలో వదిలేసి, తోముతున్న గిన్నెలు తోమకుండా వదిలేసి, 'మీకాడ పని చెయ్యలేనంటూ' వీధిలో గట్టిగా అరుచుకుంటూ వెళ్ళేవారు. షాపు నించి కూరలు తెచ్చి పర్సు టేబుల్ మీద పెడితే పర్సు మాయం. స్టీలుగిన్నెలు తోముతూ, తోముతూ, కొన్ని గోడ అవతలకి విసిరేసేది. అదోరకం దొంగతనం. పనయ్యాక, 'వెళ్ళొస్తానమ్మా' అని విసిరేసిన గిన్నెలు పట్టుకుపోయేది. అందుకే కొంచెం ఈ పనమ్మాయే నయమని ఏమీ అనకుండా ఎలాగో చేయించుకుంటున్నాను. నీమీద కోపం కాదు. పనివాళ్ళవల్ల నేను పడే బాధ నీకేం తెలుస్తుంది? ఆ అమ్మాయి మానేసిందో తెలీదు, వస్తుందో తెలీదు. వెడుదూగానిలే. మధ్యలో వెడితే అమ్మా, నాన్న కంగారు పడతారు.' అంది ప్రశాంతి.

ఆ రోజు కూడా తెల్లారి ఆరుగంటలకల్లా వచ్చే పనమ్మాయి ఎనిమిదైనా రాలేదు. ఫోన్ చేస్తే స్విచాఫ్ అని వస్తోంది. ఇక రాదని గుమ్మం కడిగి, ముగ్గేస్తుంటే ఆటోలోంచి సామానుతో మొహానికి నల్లని మాస్కు పెట్టుకుని దిగుతుంటే పైన అద్దెకున్న వాళ్ళింటికి ఎవరో వచ్చారనుకుంది. తీరా చూస్తే తనింట్లోకే వచ్చాడు బావగారబ్బాయి వాసు.

'మొహానికా ముసుగేమిటి? ఫోను కూడ చెయ్యకుండా ఇలా వచ్చావేమిటి? అని అడిగింది ప్రశాంతి.

'అయ్యో! ఎన్నోసార్లు ఫోన్ చేసాను పిన్నీ! ఫోన్ స్విచాఫ్ అని వస్తోంది. లాక్‌డౌన్ పెట్టారుగా! నా జాబ్ లేదు. రూమ్ ఖాళీ చెయ్యాల్సొచ్చింది. మా ఊరు వెడదామన్నా బస్సులు, రైళ్ళు వెళ్ళటల్లేదు. అందుకే వచ్చాను.'

టి.వి. ఆన్ చేసి వార్తలు పెట్టింది. ఎవరూ రోడ్లమీద తిరగకుండా పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. రోడ్లమీద ఎవరన్నా తిరుగుతుంటే చితకబాదుతున్నారు. మొహానికి మాస్కులు వేసుకుని తిరుగుతున్నారు. ఆఫీసులు, స్కూళ్ళు, హోటళ్ళు, దుకాణాలు అన్నీ బంద్! ఉదయం

రెండుగంటలు తెరుస్తారు. క్యూలో నిలబడి మూడడుగుల దూరం పాటించి సరుకులు కొనుక్కోవాలి. కుదిరిన వివాహాలు రద్దయ్యాయి. చెల్లెలు సునంద వివాహం కూడా ఆగిపోయింది. ఇక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అనవసరంగా వచ్చి, ఇక్కడ ఇరుక్కుపోయానని దాని సణుగుడు దానిదీ! ఇంతలో మరో ఆటోలోంచి అత్తగారి తోటికోడలు పిన్నత్తగారు కనకదుర్గమ్మ, కూతురు శాంభవి దిగారు. శాంభవి మరిది పెళ్ళని వచ్చారుట. లాక్డౌన్ మూలంగా పెళ్ళాగిపోయింది. వచ్చిన బంధువులు పెళ్ళివారింటో ఉండిపోయారు. అక్కడ చోటు లేదంటూ వీళ్ళు ఇక్కడ దిగారు. ఇంకెవరొస్తారో ఈ కరోనాకాలంలో అనుకుని "దయచేసి మా ఇంటికి రాకండి." అన్న బోర్డు తగిలించింది గేటుకి ప్రశాంతి.

ఇహ ఉదయం లేచింది మొదలు ప్రశాంతికి పొద్దున్న టిఫిన్లు, కాఫీలు, భోజనాలు, మళ్ళీ సాయంత్రం స్నాక్సు, టీలు అందరికీ అందిస్తూ వండి వడ్డించేసరికి నడుం పడిపోతోంది. ఎవ్వరూ ఏ పనీ చెయ్యరు. వంకలు పెట్టడం, అవి కావాలి, ఇవి కావాలి అని అడగడం తప్ప. చెల్లెలు సునంద సాయం చేస్తుందనుకుంటే దానికే పనీ రాదు నిష్ఠూరాలాడ్డం తప్ప. తన పిల్లలా, చిన్నపిల్లలు. ఏడేళ్ళు, అయిదేళ్ళ కొడుకులు. స్కూళ్ళు లేక వాళ్ళు కొట్టుకోవడాలు, ఏడుపులు....భరించడం కష్టమే. భర్త శంకరానికీ ఆఫీస్ బంద్! వచ్చే నాలుగంకెల కొద్దిపాటి జీతంలో సగం కోత కోసే ప్రభుత్వాలు. ఏవి బందయినా, తినే తిండికీ, తన చాకిరీకి మాత్రం బంద్ లేదు.

ఎప్పుడన్నా చుట్టపుచూపుగా వచ్చే చుట్టాలు, ప్రశాంతి ఇంట్లో తిష్ట వేసారు. అందరూ మాస్కులేసుకుని తిరుగుతున్నారు. ఇల్లంతా చెత్తగా తయారవుతోంది. ప్రశాంతినిలయం అశాంతినిలయంగా మారింది. అంతమంది వున్న ఇంట్లో ఎంత సర్దినా కుదరని పని. పెద్దగా వున్న ఇల్లు ఇరుకయింది. మజ్జిగ పలచనయింది. పిల్లలు పెరుగు వెయ్యటల్లేదని పేచీ. వాళ్ళు తినేదే పెరుగన్నం. వాళ్ళకేస్తే మిగతావాళ్ళు మాకేది పెరుగు అని నిష్ఠూరాలాడతారు. ఎంత తోమినా సింకునిండా తరగని గిన్నెలు. ప్రశాంతికీ చేసే ఓపిక లేక, కాసేపు నడుం వాలుద్దామన్నా ఏ మంచం ఖాళీగా వుండదు. ఎవరో ఒకరు దురాక్రమణ చేస్తారు. పనమ్మాయి గంగమ్మకి ఫోన్ చేసింది ఎలాగైనా రమ్మందామని. ఎలాగో ఫోన్ రింగయింది.

'అమ్మా! మా ఊరెళ్ళి......... కరోనా కదటమ్మా, ఈ లాకడోనలో ఎక్కడికీ పెల్లకూడదంట! తీరా ఇక్కడికొచ్చినాక తెలిసినాది. లాకడోనయినాక వత్తానమ్మా' అంటూ ఫోను పెట్టేసింది.

'ఏమే ప్రశాంతీ! మా మొహానింత కాఫీనీళ్ళు పొయ్యమ్మా, మందులేసుకోవాలి.' అంటూ దగ్గుతూ చెప్పింది పిన్నత్తగారు. ఇంకోచోటు నించి ఎక్కడో తుమ్ములు! 'పిన్నీ! వినోద్, కృష్ణా ఒకటే తుమ్ముతున్నారు.' అంటూ వాసు కంప్లైంటు. మనసులో భయపడినా, 'వాళ్ళగురించి నువ్వేం నాకు చెప్పక్కర్లేదు. ముందర నీ సంగతేమిటి? దగ్గుతూనే వున్నావు? ఒకేచోట ఇంతమంది ఉండడం మంచిది కాదు. నువ్వు వేరే ఎక్కడికన్నా వెళ్ళు' అని చెప్పింది ప్రశాంతి. అలా అనేసరికి నోరు మూసుకున్నాడు. ఛీ! ఈ లాక్డౌన్ ఉన్నన్నాళ్ళూ నానా ఇబ్బందులూ పడి భరించింది అందర్నీ. లాక్డౌన్ తీసేసారు ప్రభుత్వంవారు. కాని కరోనాకేసులు ఎక్కువ అయ్యాయి. అందరూ బిక్కుబిక్కుమంటూ భయంతో బతుకుతున్నారు.

లాక్‌డౌన్ ఎత్తివేయడంతో వచ్చిన చుట్టాలు వెళ్ళారు. బ్రాందీషాపులకి అనుమతి ఇచ్చేయడంతో అంతవరకు పోలీసులు చెప్పినట్లు విన్న మందుబాబులు సోషల్ డిస్టెన్స్ కూడా పాటించకుండా అందరూ తోసుకుంటూ వెళ్ళి, రేటు పెంచినాసరే, ఎగబడి మందు కొనుక్కుంటున్నారు. మాస్కులు తీసేసారు. అందరికీ గంటలు కొట్టమని, దీపాలు వెలిగించమని.... ఎన్నో జాగ్రత్తలు పాటించమని చెప్పిన ప్రభుత్వాలు ఎప్పుడైతే పట్టించుకోవడం మానేసారో, పోలీసులూ వదిలేసారు. పైగా కరోనా జీవితంలో ఒక భాగమనీ.....కరోనాతో కలిసి జీవించమనీ చెప్పి చేతులెత్తేసారు. ఇదే అదనుగా దొంగతనాలు, అత్యాచారాలు తిరిగి యథేచ్ఛగా సాగుతున్నాయి. కరోనా కేసులూ పెరిగిపోయి లక్షల్లో జనం ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. వివాహాలకి, మిగతా సమావేశాలకి ఏభయి మందికి మించి వెళ్ళకూడదని ప్రభుత్వాల అదేశం. శతకోటి సమస్యలకి అనంతకోటి ఉపాయాల్లాగ, అదే ఇప్పటి రోజుల్లో అయితే శతకోటి సమస్యలకి అనంతకోటి టెక్నాలజీలన్నట్టు, వర్క్ ఫ్రం హోమ్ పెట్టారు. ఇంటర్నెట్ ద్వారా ఇంట్లోంచే ఆఫీస్ వర్క్. పిల్లల చదువులు కూడా ఇంట్లోంచే. అందరికీ తలో గది.... తలో ఫోన్......మీటింగులకి బయటికి వెళ్ళకుండా ఇంట్లోనించే జూమ్ సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. సునంద పెళ్ళి స్కైప్ లో చూసింది. వార్తాపత్రిక ముట్టుకోడానికి భయం. కిరాణాసరుకులు, కూరలు పట్టుకోవాలన్నా భయం. అన్నీ, వైరస్ పోయేవరకు మూడు గంటలు బయటపెట్టి, శానిటైజర్ చల్లి తీసుకోవాలి. ఇది చాలక అందరూ ఏదో బాధపడిపోతున్నారనుకుంటూ.... అంతవరకూ పాతకార్యక్రమాలు, పాతసినిమాలతో నడిపిన టి.వి. ఛానెల్స్ కూడా తెర తీసేసి షూటింగ్‌లు మొదలుపెట్టారు. ఆ భయానక సీరియల్సు మళ్ళీ మొదలు.

దండం దశగుణం భవేత్ అన్నట్లు పోలీసులు దండించినంతవరకు అందరూ క్రమశిక్షణతోనే వున్నారు. ఎప్పుడైతే పోలీసులు దండన వదిలేసారో, మళ్ళీ అందరూ మామూలు స్థితికి వచ్చేసారు. మనుషుల మనసులలోను మార్పు రావటల్లేదు. ఈ కరోనా వైరస్ తగ్గేదెపుడో? మనుషుల మనసులలో వైరస్ తగ్గేదెపుడో?

మనుషుల మనసులలో వైరస్ పోవడానికి, ఈ కరోనా వైరస్ పోవడానికి ఎన్నాళ్ళు?? ఎనాళ్ళు??? ఎన్నాళ్ళిలా???

కాని.........కాని.............ఈ కరోనా మహమ్మారి పేదలని, ధనికులని, మంచివాళ్ళని, చెడ్డవాళ్ళని, పిల్లలని, పెద్దలని తేడా లేకుండా ఎవర్నెప్పుడు కాటేస్తుందో తెలీదు.

తన గానమాధుర్యంతో ప్రపంచాన్నే ఒక ఊపు ఊపి పద్ధెనిమిది భాషల్లోనలభైవేలకు పైగా పాటలు పాడి, తన ప్రేమ వాక్కులతో అందర్నీ అలరించిన గానగంధర్వుడు.... మన తెలుగువాడు అయిన శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం గారిని పొట్టన పెట్టుకుందీ కరోనా వైరస్. దేశప్రజలందరికీ తీరని వ్యధని మిగిల్చింది. ఒకప్పటి రోజుల్లోలా జ్వరం వచ్చినా, తుమ్మినా, దగ్గినా పరవాలేదనుకునే కాలం కాదిది. అదే జ్వరం, దగ్గు, తుమ్ములు ఇప్పుడొస్తే వాటిచుట్టూ ప్రమాదం పొంచివుండి, పొయ్యేకాలం ఇది. - - ఇది........ కరోనాకాలం!

తస్మాత్ జాగ్రత! .........జాగ్రత!!............జాగ్రత!!!

❖❖❖❖❖


Adyar Ananda Bhavan
SWEETS & SNACKS
AAB
SYDNEY
A2B
VEG. RESTAURANT
Adyar Ananda Bhavan
Vegetarian Restaurant
Multi Cusine
OUR DELICIOUS FOOD AT YOUR CITY
Adyar Ananda Bhavan brings you exciting vegetarian food, making us a perfect place for dining with family or just a quick bite on the go. Food at our pure vegetarian restaurant is made using the fresh ingredients ensuring that we serve the healthiest food. For serving superior quality food at fair prices, Adyar Ananda Bhavan is reckoned among the best veg restaurants in Chennai and all over India and abroad.
Call Us At
(+02) 9633 2767
ORDER NOW
116 Wigram St
Harris Park
www.a2bsydney.com.au

❖❖❖❖❖


AMARAVATHI
DINE IN • RESTAURANT
Opening Hours
Mon-Sun: 11:00 am – 10:30 pm
Contact Details
AMARAVATHI Harris Park
42 Marion Street, Harris Park NSW 2150
02 8606 2279
AMARAVATHI Wentworthville
Shop 3 / 1-5 Dunmore Street, Wentworthville NSW 2145
02 8606 3333

# నన్ను వదలి నీవు పోలేవులే

శ్రీమతి కమల పరచ, కాలిఫోర్నియా, అమెరికా

అంటే అన్నానంటారు కానీ ఎప్పుడూ ఏమండీగారి మీద కంప్లైంట్సేనా అని ఫ్రెండ్స్ కోపం పడుతూ ఉంటారు. ఏమి చేయను చెప్పండి మరి పరిస్థితులు అలా వస్తున్నాయి. నిన్న మధ్యాహ్నం ఉన్నట్లుండి సూట్కేస్లు రిపేర్ చేయించుకొద్దాం పదా అని రెండు సూట్కేసులూ డిక్కీలో వేసి బయలుదీసారు. " ఇప్పుడెందుకు మనమేమి యు. యస్ వెళ్ళటం లేదు కదా" అన్నాను . " వెళ్ళినప్పుడు కావాలి కదా అప్పటి కప్పుడు ఎట్లా తయారవుతాయి? అయినా ఎప్పుడు అంటావుగా ముందు జాగ్రత్త మంచిది అని. పద పద." అన్నారు.

హమ్ నా మాటలు నాకే అప్పచెప్పుతుంటారు సందు దొరికినప్పుడల్లా అని సణుక్కుంటూ బయలుదేరాను.

నాలుగింటికి సికింద్రాబాద్ దగ్గర మొదలు పెట్టి వెతుకుతూ వెతుకుతూ ఎవరినీ . . . సూట్కేస్ రిపేర్ చేసే అతడిని ఆరుగంటలకు చిక్కడపల్లి చేరాము. అక్కడో సూట్కేస్ ల షాప్ కనిపించింది. బాస్ గారు, డ్రైవర్ గారు సూట్కేస్లు తీసుకొని దిగారు. నేనేమో చుట్టూ చూస్తూ కార్ లో కూర్చొని ఉన్నానా సూట్కేస్ షాప్ పక్కనే గాజుల దుకాణం కనిపించింది. సరే ఏమండీగారు ఆ షాప్ వాడి పుట్టుపూర్వోత్తరాలు కనుక్కొని బేరం సెటిల్ చేసుకునే లోపల గాజులు కొనుక్కుందామని దిగాను. గాజులు చూస్తూ ఎందుకో అనుమానం వచ్చి బయటకు చూసానా కార్ కనిపించలేదు. ఓ క్షణం కంగారు పడి, ఎప్పుడూ ఇంతే అని విరక్తిచెంది, పోనిద్దూ చిక్కడపల్లి మన ఇలాకానే గా చుట్టూ బోలెడు మంది మనవాళ్ళున్నారు. రాత్రికి ఎవరింట్లో నో పడుకొని పొద్దున పోవచ్చులే ఐనా ఇదేమైనా కొత్త విషయమా దిగులుపడేందుకు! పెళ్ళైన కొత్తలో ఏమండీ ఫ్రెండ్ ఖన్నా " ఆరాధన సినిమా బాగుందిట. రాజేష్ ఖన్నా,షర్మిళాఠాగూర్ బాగున్నారట వెళుదాము" అన్నాడు. ఆయన భార్య పరీ , నేను కూడా చూద్దామని సరదాపడ్డాము. తిరిగి వచ్చేటప్పుడు బయట డిన్నర్ చేసివద్దాము అంటే వాకే అనేసారు ఏమండీలు. అమ్మయ్య రాత్రి వంట పని తప్పింది. లేకపోతే రోజూ డిన్నర్ పుల్కాలకు ఆంధ్రా కూరనా? మళయాళీ కూరనా ఏది వండాలా అని ఇద్దరమూ తలలు బద్దలు కొట్టుకోవలసి వచ్చేది. రోజూ నేను కాలేజ్ నుంచి వచ్చేసరికి లంచ్ కు నీ ఇష్టం వచ్చినవే వండుతావు కదా, ఇప్పుడు నాకు కావలసినవి నేను వండుకుంటాను అని ఒక్కోసారి చిన్నపాటి గొడవలు కూడా అయ్యేవి. ఏమండీలిద్దరూ ఏ రాయైతే ఏముందిలే, రెండూ ప్రయోగాలేగా, చెత్తబుట్టలో వేసినట్లు మా పొట్టలో వేస్తారు అని విరక్తి గా ఊరుకునేవారు. ఏదైతే నేమి ఈ రోజు ఆ బాధ లేదు. ఎంతైనా పెళ్ళైన కొత్త కదా. మనం ఏమి చెప్పినా వింటారు లే అని మేమిద్దరమూ నవ్వుకున్నాము. నలుగురమూ స్కూటర్ లెక్కి ఝూం మంటూ వెళ్ళాము. కొత్త సినిమా పైగా టాక్ కూడా బాగుంది. సినిమా బాగుంది. అప్పటికే చూసిన వాళ్ళు రాజేష్ ఖన్నా టోపీ, స్కార్ఫ్ కట్టేసుకుంటున్నారు. పాపం పరీక్షల మూలంగా వీళ్ళకు ఆ టోపీలు పెట్టుకోవటం లేట్ ఐపోయింది. లేకపోతేనా అని నేనూ , పరీ సీక్రెట్ గా నవ్వుకున్నాము. ఎంజాయ్ చేసాము నలుగురమూ. సినిమా అయిపోయి బయటకు వస్తే అబ్బ ఎంత మంది జనాలో ఇసుకవేస్తే రాలనంత ఉన్నారు. ఏమండి స్కూటర్ ను చిన్నగా జనాలను తప్పిస్తూ తీసుకెళుతున్నారు. నేను ఎక్కడ తప్పిపోతానో అని భయం భయం గా వెనక సీట్ పట్టుకొని నడుస్తున్నాను. గేట్ దగ్గరకు రాగానే నేను ఎక్కుదామని సద్దుకుంటున్నాను ఇంతలో రయ్ మని ముందుకు వెళ్ళిపోయారు ఏమండీ గారు. నేను బిత్తరపోయాను. కాస్త తేరుకొని ఏమండీ అని పిలిచేసరికి ఏరీ అప్పటికే ఝూం అంటూ దూసుకుపోయారుగా. ఏమి చేయాలి చెప్మా అని పరీవాళ్ళ కోసం చుట్టూ చూస్తుంటే, పరీవాళ్ళ కన్నా ముందు అక్కడ ఉన్న మా క్లాస్ అబ్బాయిలు నవ్వుతూ కనిపించారు . ఏదో సామెత మొగుడు కొట్టినందుకు కాదు . . . . అన్నట్లు ఉక్రోషం ఏడుపు వచ్చేసాయి. రేపొద్దున కాలేజ్ లో ఎంత ఏడిపిస్తారో ఏమో దేవుడా! ఏమి చేయాలో తోచక బిత్తర చూపులు చూస్తూ ఉన్నాను. ఇంతలో ఖన్నా, పరీ వచ్చారు .

"ఇదేమిటి ఒక్కదానివే ఉన్నావు? కుమార్ ఏడీ?" అని అడిగాడు ఖన్నా.

"వెళ్ళిపోయారు" అన్నాను.
పాపం ఆయన కు నేను చెప్పింది అర్థం కావటానికి కాస్త టైం పట్టింది. పరీ ను నా దగ్గర ఉంచి ఆయనా రయ్ మని వెళ్ళిపోయాడు. "కుమారేమిటీ నిన్నొదిలి వెళ్ళిపోయాడు? ఏ అందమైన అమ్మాయో కనిపించలేదు కదా?" అని పరీ జోక్ లు వేస్తుంటే నేనేమో కోపంగా, ఉక్రోషంగా మూతి ముడుచుకున్నాను. ఓ అరగంటైనాక ఇద్దరూ వచ్చారు. వస్తూనే ఏమండీ “అదేమిటీ నేను వెళ్ళిపోతుంటే పిలవద్దా” అన్నారు.
ఊం వదిలేసి పోవటమే కాక దబాయింపు కూడానూ అనుకుంటూ, స్కూటర్ ఎక్కుతూ "ఎక్కడ కలిసారండీ " అని ఖన్నాను అడిగాను.
"సిగ్నల్ దగ్గర ఆగి ఉన్నాడు. పైగా నన్ను చూసి పరీ ఏది?" అని అడిగాడు. మా పరీ సరే ముందు మీ ఆవిడేది? అంటే వెనక ఉందిగా అని చూసుకొని నువ్వు లేవని గాభరా పడ్డాడు. నాయనా ఆవిడను అక్కడే వదిలేసి వచ్చావు అని చెప్పి తీసుకొచ్చాను. సిగ్నల్ పడింది ఆగాడు కాబట్టి తొందరగా దొరికాడు లేకపోతే ఎంత దూరం వెళ్ళాల్సి వచ్చేదో " అన్నాడు.
అదో అది మొదలు అప్పుడూ ఇప్పుడూ ఇలా వదిలిపోతునే ఉన్నారు. అయినా నన్ను వదలి ఎక్కడికి పోతారు వస్తారులే అని సద్దుకొని తీరికగా గాజులు, బొట్టుబిళ్ళలు, క్లిప్స్ కొనుక్కుంటున్నాను. ఇంతలో సెల్ రింగైంది. ఇంకెవరూ ఏమండీనే “ఎక్కడున్నావు” అంటూ.
“ఆ. . . ఎక్కడుంటానూ మీరెక్కడ వదిలేసి వెళ్ళారో అక్కడే. ఆ సూట్కేస్ షాప్ పక్కన గాజుల దుకాణంలో” అన్నాను. వచ్చేసారు. నేనూ నా షాపింగ్ ముగించి వెళ్ళి కార్ లో కుంచం సీరియస్ గా కూర్చున్నాను. మరి ఆ మాత్రమైనా సీరియస్ గా ఉండకపోతే ఎట్లా! ఏమనుకున్నారో ఏమో కాస్త సంజాయిషీగా “కొంచం దూరం వెళ్ళాక చూసుకున్నాను నువ్వు పక్కన లేవని” అని నాతో అని డ్రైవర్ తో” నువ్వైనా చెప్పలేదిమిరా మేడం కార్ లో లేరని” అని అడిగారు.
"మీరు మాట్లాడుతుంటే మేడం తోనే అనుకున్నా సార్ " జవాబు
హూం బాగుంది సంబడం బాస్ కు తగ్గ అసిస్టెంట్!

❖❖❖❖❖




# సంగీత నాదామృతం పదం3

డా. పద్మ మల్లెల, సిడ్నీ



ముందుగా పాఠకులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. గత సంచికలలో మనం సామ గానంలోని స్వరాలు అవి లెక్కించే విధానాలను తెలుసుకున్నాము ఇంకా దాని వివరాలను చూస్తే ఇలా ఉన్నాయి. సామగానంలోని భాగాలను వస్తు మరియు అంగము అనే పేర్లతో పిలుస్తారు. దీనిలోని మన పాటకి సరిపోలే అంశాలను గీతకాలు అంటారు. ఈ గీతకాలలో పెద్ద భాగాలను 'వస్తు' అని చిన్న భాగాలను అంగాలని పేర్కొంటారు. ఇక ఈ భాగాలను గానం చేసే కాల ప్రమాణాన్ని 'తాళం' అంటారు. ఒక గీతకంలోని విభాగాలను తాళాంగాలలో కొలుస్తారు.ఇక ఒక వర్ణాంగం అంటే ఒక వర్ణంలోని భణితి హెచ్చు తగ్గులను సూచిస్తుంది. తాళం అనేది సామగానంలో రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చు. ఒకటి సాధారణ విధానంలో లఘువు, గురువు మరియు ప్లుతము అనే క్రియల కాలప్రమాణం గా అర్థంచేసుకోవచ్చు. ఇక ఈ అంగాలన్నీ సామగానానికి సంబంధించిన చచ్చత్పుట , షట్పితా పుత్రక తాళాలలో ఉంటాయి. ఈ తాళాలలో అంగాలు మామూలు మన సంగీతం లో ఆవర్తనాలు తిరిగి మరల మరలా వేసినట్టు కాకుండా ఒక ఆవర్తనం ఒక సారి మాత్రమే వేస్తారు. తాళం గీతకం యొక్క మొత్తం కాలప్రమాణాన్ని నియంత్రిస్తుంది.

ఇక తాళంలో క్రియలు సశబ్ద మరియు నిశబ్ద అని రెండు రకాలు. ఇది ఇప్పటి సంగీతం లో కూడా అలాగే ఉంది కానీ తాళం వేస్తే పద్ధతులు లెక్కలు వేరే రకంగా ఉన్నాయి. తాళం కూడా మూడు కాలాల్లో ప్రదర్శింప పడుతుంది అవి వరుసగా ఏకకాలము, ద్వికాలము మరియు చతుష్కాలము.

తరువాత సామ గానంలో ముఖ్యమైనది స్వరం. అనగా ఇక్కడ స్వరం అంటే గీతకం యొక్కతాళం లో దాని భణితిని సూచిస్తుంది. ఈ melodic structure of గీతకను విదారి అంటారు. ఈ విదారి తిరిగి మహతి విదారి మరియు అవాంతర విదారి అని రెండు రకాలు. మహతి విదారి మొత్తం వస్తు యొక్కmelody ని నియంత్రిస్తే అవాంతర విదారి చిన్న చిన్నభాగాల యొక్క melody ని సూచిస్తుంది. ఒక వరుస కల విదారిని ఏకక అంటారు. అదే రెండు వరుసలు ఉంటే వివిధ అని అదే రెండు కన్నా ఎక్కువ వరుసలు కల విదారిని వృత్తం అంటారు. ఇలా సామ వేదం లక్షణాలు చాలా ఉన్నాయి కానీ మనకి సంగీతం గురించి

సంబధించి కొంత వరకూ ప్రస్తుతించుకున్నాం కనుక తరువాత సంగీత పరిణామక్రమం లో రెండో శతాబ్దం లో తొల్కాప్పియం అనే తమిళ్ర గ్రంధం లో కొంత సంగీత చర్చవివరాలు కనపడుతాయి.తరువాత పరిణామ క్రమం లో 7 వ శతాబ్దం లోని పల్లవ రాజుల కాలం లోని ఒకటవ మహేంద్ర వర్మ కాలం నాటి కుడుమియాన్ మలై శిలాశాసనం లో సంగీతం గురించిన వివరాలు ఉన్నాయి. ఈ శిలా ఫలకం తమిళనాడు లోని పుదుకొట్టై జిల్లాలో ఉంది. దీని నిడివి 14 అడుగుల పొడుగు 13 అడుగుల వెడల్పు ఉంది. ఈ ఫలకం నమః శ్శివాయ సిద్ధం నమః అని మొదలవుతుంది. ఇప్పటి 'కటపయాది' పధకం 72 మేళకర్తల పధకం లోని స్వర సంకేత విధాన మయిన ర రి రు, గ గి గు వంటి స్వరాలు చెక్కబడి ఉన్నాయి. ఇంకా మిగతా వాక్యాలు ఇలా ఉన్నాయి:

' మధ్యమ గ్రామే చతుష్ప్రహార స్వరాగమా:'

షడ్జ గ్రామే చతుష్ప్రహార స్వరాగమా:' వంటి వివరాలు ఉండి శిలా శాసనం మొత్తం పరమేశ్వరుడైన శివుడికి అర్పణ చేయబడి ఉంది. తరువాత గమనిస్తే మనకి సామగానం కాలం నుండి 6 7 శతాబ్దాల వరకూ సంగీతం గురించిన వివరాలు తప్ప సంగీత రచనలు వాటి గానం గురించిన వివరాలు తెలియ రాలేదు. ఇక 6 వ శతాబ్దం లో bhakthi movement మొదలయిన తరువాత తమిళ వాఙ్మయం లో తేవారాలు, దివ్య ప్రబంధాలు రచింపబడ్డాయి కానీ వాటి సంగీతం మనకి లభించ లేదు. కానీ దేవాలయాల్లోకి ఓదువరుల ద్వారా కొన్నిటి సంగీత వరుసలు లభ్యమయ్యాయి. సంస్కృత పరిణామ క్రమంలో కొన్ని నామ సంకీర్తనలు మాత్రమే ఉండేవి. తరువాత క్రమంలో 12 వశతాబ్దం లో జయదేవ కవి యొక్క గీత గోవిందం అష్టపదులు వచ్చాయి. జయదేవ కవి అనటం లోనే అప్పటి కాలం లో కవిత్వానికి గల ప్రాముఖ్యం అర్ధమవుతుంది. ఈ గీత గోవిందం తాళ పత్రాలు Odissa state museum లోఉన్నాయి. ఈ గీత గోవిందం లో మొత్తం 12 అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాలు తిరిగి 8 ప్రబంధాలుగా విభజింపబడి ఒక్కొక్క ప్రబంధంలో రెండు అష్ట పదుల చొప్పున 24 అష్టపదులున్నాయి. ఇవి ప్రేమ విరహిత రాధా అమ్మవారిని గురించి వర్ణింప బడి మధుర భక్తి సూచిస్తూ ఉంటాయి. వీటిలో జయదేవ కవి అని వాగ్గేయకారముద్ర మరియు పద్మావతీ రమణ అని వారి భార్య పేరు ముద్రాంకితాలుగా ఉన్నాయి. కనుక ఈ అష్టపదులు కవిత్వం మరియు నాట్యం నుండి సంగీతం విడివడి తనకు ఒక స్థిరమైన స్థానం సంపాదించుకునే తొలి ప్రయత్నంగా చెప్పవచ్చు. ఈ సంగీత పరిణామ క్రమాన్ని తిరిగి వచ్చే సంచిక లో కొనసాగిద్దాం.

ఇక ఈ ఆగష్టు మాసంలో వరలక్ష్మీవ్రతం సందర్భంగా ఈ సంచికలో మైసూర్ వాసుదేవాచారి గారి గౌరీమనోహరి రాగం లోని వరలక్ష్మి నమోస్తుత అనే కీర్తన గురించి తెలుసుకుందాం. ముందుగా కీర్తన

పల్లవి:

వర లక్ష్మీ నమోస్తుతే వరదే నరహరి సుఖదే

అనుపల్లవి:

అరవింద లోచనే అఘబృంద మోచనే

అరుణాంబుజ వర సదనే అమరేంద్రనుత చరణే ||వరలక్ష్మీ||

చరణం:

వాసుదేవ వినుత రతే వాసవాది వందితే

భూసురాది సేవితే భాసుర మణి భూషితే

దాసజన కల్పలతే ధరహసితే సువృత్తే

ఈ కీర్తన పరిశీలిస్తే పల్లవి, అనుపల్లవి లో రకార ప్రాస హృద్యం గా ఉంటుంది. చరణంలో సకార ప్రాస గమనార్హం. సంగీత పరంగా చూస్తే గౌరీమనోహరి రాగం 72 మేళకర్తల పథకంలో 21 వ మేళకర్త రాగం. చక్కని లాలిత్యం ధీరత్వం కలగలిపిన రాగం. చాలా తక్కువ రచనలున్నప్పటికీ అతి ప్రఖ్యాతి గాంచిన రాగం.

ఈ రాగం లో త్యాగ రాజ స్వామి వారి గురులేక ఎటువంటి అనే కీర్తన మనిషి జీవితం లో గురువు యొక్క ప్రాశస్త్యం వివరించే రచన.సారస సమ మృదు అనే స్వాతి తిరునాళ్ రచన, బ్రోవ సమయ మిదే అనే కరూర్ దేవుడు అయ్యర్ రచన మరియు గంగాధర శివ అనే శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీ జీ రచనలు ఉన్నాయి.

ఈ రాగాన్ని దీక్షితుల వారి సాంప్రదాయం లో గౌరీ వేళావళి అంటారు. ఈ రాగం లో ఆయన కీర్తన కౌమారి గౌరీ వేళవళి డా. బాలమురళీ కృష్ణ గారు చాలా ప్రాచుర్యం లోకి తీసుకు వచ్చారు. కనుక పాఠకులందరికీ మరొక్కసారి భారత స్వాతంత్ర్య దినోత్సవ మరియు వరలక్ష్మి వ్రత శుభాకాంక్షలతో సెలవు.

వరలక్ష్మి నమోస్తుత అనే కీర్తన కర్ణాటక గాత్ర విద్వాంసురాలు శ్రీమతి ఎమ్.ఎల్ వసంతకుమారి గారి గళంలో ఈ లింకు ద్వారా వినండి.

https://www.youtube.com/watch?v=gChOFWBJsNw&list=RDgChOFWBJsNw&start_radio=1

❖❖❖❖❖




# దేవుడికెరుక

కీశే.శ్రీ గండికోట విశ్వనాథం

సూరీడు నడి నెత్తి కొచ్చేడు
తన కంటె ముందు యెప్పుడో పుట్టిన చెట్టు
తనలాంటి వాడి చెమట యిగిర్చింది, నీడ యిచ్చింది
సత్తు గిన్నె, గంజి నీళ్ళు
చెత్త చెంబు, మురికి నీళ్ళు
చితికిన బతుకు, కతికిన మెతుకు
జడుపు రగిలించేయి, కడుపు మండించేయి.

కల్తీ యిత్తనాలు కాటేసేయి
పత్తి కాయలు వుత్తి మిత్తి కాయలయేయి
రెక్కల కష్టం దిష్టి బొమ్మనే స్పష్టంగా చూపింది
నీరు రాని బోరు బావి బావురుమని కునికింది
పురుగుల మందు డబ్బాకి డబ్బియ్యకపోతే
నీ యబ్బకాడికి పోతావేటని వెటకారించిన
దుబ్బు సుబ్బిగాడి దెబ్బ దబ్బున ఎరుక చేసింది

సూరీడు కోపంతో ఎర్రబారి దోబూచు లాడేడు
పొగ చూరిన యింటి గుమ్మం ముందు
మంద మీద దూకే పులిలా
చిందులేసే మందు బాబులా
లేచిన త్రాచు పాములా, రేగిన రేచు కుక్కలా
వూగి పోతూ పేట్రేగి పోతూ తిడుతూ కొడుతూ
నెట్టుతూ లాగుతూ పెనుగు లాడుతూ
కుర్రదాన్ని, అడ్డొచ్చిన ఆలిని గేలి చేస్తూ
చట్టి, ముంత, కంచం, మంచం, తట్ట, బుట్టా
పారెస్తూ విసిరేస్తూ ఇంటిని ఆక్రమిస్తూ
కాల్ మనీ కేటు గాళ్ళ ,కాల యముని దీటుగాళ్ల
దౌర్జ న్యానికి దాష్టికానికి, తన కష్టానికి నష్టానికి
మదుపెట్టి మట్టిని నమ్ముకున్న ఆశన్న
కుదువపెట్టి వంటిని అమ్ముకున్న రైతన్న
ఆసరా కోసం శోకంలో కోపంలో ఏం చేస్తాడో
ఏమవుతుందో ? దేవుడికెరుక !!

❖❖❖❖❖

# జీవన్ముక్తి

శ్రీమతి శ్రీధర ఉషా శ్రీదేవి, సిడ్నీ

యాంత్రిక జీవితమేకదా అని విరక్తి

పనిపై కేంద్రీకరించక వ్యయమయ్యే భుజ శక్తి

వృధా విషయాలపై చూపెను అమితాసక్తి

విందుగా పసందుగా మహత్తరంగా కలిగే రక్తి

ఎదుటివారిని విమర్శించుటకే ఉపయోగపడసాగే కుయుక్తి

బానిసయ్యే శరీర భోగములకు విలాసము లకు వ్యక్తి

విని విని మన మయ్యే ప్రతి సూక్తి

కానీ ఇక దైహికవ్యాపారమునకు మాత్రము ప్రథమ పంక్తి

మరిక ఎక్కడ లభించును, ఎప్పుడు లభించును, ఎలా లభించును... జీవన్ముక్తి?

❖❖❖❖❖



# ప్రేమ

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

వంశీకి రాధ అంటే వల్లమాలిన ప్రేమ. ఆమెను దేవతగా భావిస్తాడు, ఆరాధిస్తాడు. పొద్దున లేవగానే ఆమె చిరునవ్వులు చిందించే వదనం అతడికి కనిపించాలి. రాత్రి పడుకోబోయే ముందు ఆమె అతడిని తన అక్కున చేర్చుకోవాలి. ఆమె చేసే సపర్యలు అతడిని పూర్తిగా అస్వతంత్రుడిగా చేసేసాయి. ఆమె ప్రేమగా అతడికి అన్నం తినిపించాలి. ఆమె మమకారం చిప్పిలిపోతుండగా అతడి తలకు నూనె రాసి, అతడిని తన గుండెలకు హత్తుకుని తల దువ్వాలి. చివరికి అతడు వేసుకునే దుస్తులు కూడా ఆమె బీరువాలోంచి ఎంపిక చేసి అతడికి తీసి ఇవ్వాలి.

ఇలా చాలా సంవత్సరాలు రాధ సాన్నిధ్యంలో వంశీ మైమరచి వున్నాడు. కాని రోజులు మారాయి. ఇప్పుడు అతడి జీవితంలోనికి రాజ్యం అనే మరొక స్త్రీ ప్రవేశించింది. ఆమె అతడిపై సమ్మోహన మంత్రం ప్రయోగించినట్లుంది. ఆమెను ఇంటికి తెచ్చేసుకున్నాడు. ఆమెని పెర్రిగా ప్రేమించసాగాడు. ఎప్పుడూ ఆమె ధ్యాసే. ఆమె చుట్టూనే తిరుగుతూ వుంటున్నాడు. ఇప్పుడు అతడు రాధను ఎక్కువగా పట్టించుకోవడం మానేసాడు.

అది రాధకి రుచించటల్లేదు. చాలా కంటగింపుగా మారింది. తట్టుకోలేక పోతోంది. వంశీ, రాజ్యం కలిసి ఊసులాడుకుంటుంటే ఏదో పని వున్నట్లు వారి మధ్యకు వెళ్ళేది. వారి ప్రేమను భగ్నం చేయడానికి శతవిధాల ప్రయత్నించేది. ఇది రాజ్యం భరించలేక పోతోంది. సహించినంత వరకు సహించింది. రోజుల తరబడి, నెలల తరబడి. ఎప్పటికైనా రాధ తమ ప్రేమకు అడ్డు రాకుండా వుంటుందని ఎంతో ఆశపడింది. కాని రాధలో ఏమాత్రం మార్పు రావటల్లేదు. ఇక ప్రఛ్ఛన్న యుద్ధం లాభం లేదనుకుంది. రాజ్యం ప్రత్యక్షంగా రాధతో యుద్ధానికి దిగింది.

ఇప్పుడు వంశీ ఇల్లు ఒక రణరంగం. ప్రశాంతంగా ఉన్న వాతావరణం పూర్తిగా మారిపోయింది. వంటింట్లోంచి గిన్నెల చప్పుళ్ళు, ఇద్దరూ గట్టిగా అరుచుకోవడాలు -
ఇవి అతడికి దుష్ప్రభాతం పలికేవి. రాత్రి అంతా వ్యాకులత చెందిన మనసుతో బాధపడుతూ కలత నిద్రలోకి జారుకునే అతడికి తెల్లవారగానే తిరిగి యుద్ధం మొదలైందని సూచనగా శంఖారావాల్లాగు ఆ గిన్నెల చప్పుళ్ళు వినపడుతూ వుండేవి.

వంశీలో అంతర్మథనం మొదలయింది. రాధను, రాజ్యాన్ని సమానంగా ప్రేమించడం తను చేసిన తప్పా? ఇప్పుడు వారిద్దరి మధ్యా సయోధ్యను ఎలా కుదర్చాలి? ఇది ఆతడిని వేధిస్తున్న సమస్య.

ఇలా వుండగా అకస్మాత్తుగా రాధ స్నానాల గదిలో కాలు జారి పడింది. తొడ దగ్గర ఎముక విరిగింది. వైద్యులు కాలికి పట్టీ బిగించి, మూడు నెలలు మంచం మీదే వుండాలని సలహా ఇచ్చారు. ఆమె బ్రతుకు అస్తవ్యస్తమై పోయింది. గుక్కెడు మంచినీళ్ళు కావాలన్నా ఆమె రాజ్యం మీద ఆధారపడ వలసి వచ్చేది. వంశీ పగలు ఉద్యోగరీత్యా ఇంట్లో వుండడాయె! రాజ్యాన్ని సహాయం అడగడానికి రాధలోని ఆభిజాత్యం అడ్డువచ్చింది. అహంకారం బుస కొట్టింది.

కాని రాజ్యానికి రాధమీద అపరిమితమైన జాలి కలిగింది. రాత్రి పగలు ఆమె మంచం వద్దనే వుంటూ, ఆమెకు అన్ని సపర్యలూ ఒక దాసిలా చెయ్యసాగింది. ఆమెకు పొద్దున్న లేవగానే మొహం కడిగేది. వేడి వేడి కాఫీ అందించేది. తల దువ్వేది. ఆ

మె మలమూత్రాలు ఎత్తి పారపోసేది. ఆమె ఒడలంతా సేవలాన్ కలిపిన గోరువెచ్చటి నీటితో తుడిచి, కొత్తబట్టలు తొడిగేది. ప్రేమగా కంచంలో అన్నం కలిపి ఇచ్చేది. ఆమె భోజనం పూర్తి చెయ్యగానే మూతి తుడిచి, ఆమె పక్క బట్టలు మార్చి, ఆమెను పడుకోబెట్టేది. ఆమె సపర్యలు చూస్తుంటే రాధకు ఏడుపు వచ్చేసేది. రాజ్యం చూపే ప్రేమానురాగాలకు పశ్చాత్తాపంతో ఎంతో కుమిలి పోసాగింది.

మూడు నెలలు గడిచాయి. రాధ తిరిగి మామూలుగా లేచి తిరగసాగింది. ఆమెకు పూర్తిగా స్వస్థత చేకూరింది,

ఇప్పుడు ఆ ఇద్దరి మధ్య గొడవలు పూర్తిగా సమసి పోయాయి. ఇద్దరూ పరస్పరం ఎంతో ప్రేమానురాగాలతో మసలసాగారు.

ఇప్పుడు వంశీకి లేవగానే గిన్నెల చప్పుళ్ళు వినపడటల్లేదు. అరుపులు, కేకలు వినపడటల్లేదు. టి.వి.లో భక్తి ఛానెల్ వారి వేంకటేశ్వర సుప్రభాతం, తదితర స్తోత్రాలు వినపడసాగాయి. ఆ ఇద్దరి స్త్రీల మధ్యా జరిగే మధురమైన సంభాషణ వినిపించేది . ఆ సంభాషణ ఇలా సాగేది.

"రాజ్యం! అబ్బాయి లేచినట్లున్నాడు. ఇదుగో ఈ కాఫీ తీసికెళ్ళి ఇయ్యి.."

"అలాగే అత్తయ్యా. మిమ్మల్ని వంటింట్లోకి రావద్దని ఎన్ని సార్లు చెప్పినా మీరు వినటల్లేదు. హాయిగా హాల్లో కూర్చుని టి.వి. చూసుకోండి. క్షణాల్లో నేను స్నానం చేసి వంట చేసేస్తాను.'

"అలాగే లేవే. నాకు ఆడుకోవడానికి ఒక మనవడినిస్తే అలాగే హాల్లో వాడితో ఆడుకుంటూ కూర్చుంటాను."

"మీ ఆశీస్సులుంటే అదేమంత భాగ్యం అత్తయ్యా! కొద్ది నెలలాగండి."

"ఆఁ.....! ఎంత మంచివార్త చెప్పావే! ఉండు, నీ నోట్లో పంచదార పోస్తాను."

వంశీకి అనిపించింది. 'ఒక్కోసారి జరిగే చెడు సంఘటనలు కూడా మేలే కలిగిస్తాయి. మూడు నెలల క్రితం తన తల్లికి కాలు విరగకపోయి వుంటే ఈ రోజు తన ఇల్లు ప్రశాంతి నిలయంలా మారేది కాదు కదా!'

❖❖❖❖❖

**లక్ష్మీం క్షీరసముద్ర రాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీమ్ ।**
**దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురామ్ ।**
**శ్రీమన్మంధ కటాక్ష లబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరామ్ ।**
**త్వాం త్రైలోక్యకుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్ ॥**

## శ్రావణమాస వరలక్ష్మీ వ్రత శుభదినం ఆగష్టు 20 వ తేదీ, మహిళలందరికీ శుభాకాంక్షలు!

# తెలుగువాణి

## *Radio 2TripleO FM 98.5MHz*

*8 -10AM on Saturday – Sydney Time*
*2.30 -4.30 AM on Saturday - India Time*
*(Please check for equivalent Local time@ your place)*

*Listen to Teluguvani on Radio 2Triple O FM 98.5MHz or DAB 985 or Listen audio by dialing: +61 2 8080 5650 Or Tunein App on Android / iPhone*

*Mrs Raja Tallapragada – Convener*

*Mr Chandrasekhar Raghavaraju -Coordinator*

*Mr Sai Gollapudi - Coordinator*

*For sponsorship and other details contact : Convener on 0422 953 668 or*

*Email: vani@sydneytelugu.org*

*Follow the links below :*

*https://Radio2tripleo.com.au*
*http://s7.viastreaming.net/8500/m*
*https://www.facebook.com/telugu.vani.52*

ఈవారం ప్రశ్న సమాధానం: *Please click the link below:*
*https://www.sydneytelugu.org/resources/evaram-prasna*

❖❖❖❖❖




❖❖❖❖❖

# సెల్ఫీ పిచ్చి కథ

----వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్, USA



అసలు ఇది నాకు చిన్నప్పుడూ లేదు, కాస్త పెద్దప్పుడూ లేదు, ఆ మాటకొస్తే తెలిసో తెలియకో క్వీన్ విక్టోరియా తో పెళ్ళప్పుడూ లేదు కానీ అదేమిటో పెద్దమ్మాయి పుట్టగానే ఉన్న వేపకాయంత వెర్రి కాస్త ముదిరి పిచ్చి కి ప్రమోషన్ అయింది అని ఒప్పేసుకుంటాను. అనగా, సొంత పిల్లలు, మనవలు, మనవరాళ్ళు పుట్టుకొస్తే జీవితంలో జరిగే ప్రధానమైన మార్పు ఫోటోల పిచ్చి ముదరడం నాకు కూడా జరిగింది. ఎంత ముదిరిందీ అంటే.. స్నానాల గది, వంటిల్లు, పక్క మీద, చెట్ల మీద, నా నెత్తి మీద, వీపు మీద ..ఒకటేమిటి అన్ని చోట్లా ఆ చంటి వాళ్ళ విన్యాసాల ఫోటోలు కొన్ని వందలూ, వేల గంటల విడియోలు ఇప్పటికీ మా ఇంట్లో అడుగడునా కనపడుతూనే ఉంటాయి. ఇక పిల్లలు పెద్దయ్యాక ఆ పిచ్చి కాస్త తగ్గి, మళ్ళీ ఒరిజినల్ వేపకాయ సైజుకి తగ్గి పోయింది కానీ కానీ ఇదిగో..ఈ వెధవ జేబులో ఫోన్లూ వాటిల్లో కెమేరాలూ, అందులో మనకి మనమే ఒంటరిగా అడ్డమైన భంగిమల్లోనూ ఫోటోలు తీసేసుకుని శునకానందం పడిపోయే రోజులు వచ్చేటప్పటికి “వయసు మళ్ళిందోయ్ మొగుడూ, ఏమిటా వెధవ్వేషాలూ” అని మా క్వీన్ విక్టోరియా గదమాయించినా ఈ పిచ్చి ముదిరి తలకి రోకలి చుట్టమనే విధంగా తయారయింది నా పరిస్థితి. అంతే కాదు ఎవరి పిచ్చి వారికి ఆనందం అనే సామెత ఈ విషయంలో నాకే కాదు అక్షరాలా యావత్ పవిత్ర భారతీయులకి అన్వయిస్తుంది అని కూడా అర్థం అయింది. “నీకు సెల్ఫీ పిచ్చి ఉంది అని తిన్నగా చెప్పి చావక ఈ పిచ్చి పిచ్చి వాగుడు అంతా ఎందుకూ అంది క్వీన్ విక్టోరియా నా చేతిలోంచి సెల్ ఫోన్ అరగంటలో ఐదో సారి లాగి పారేస్తూ. అప్పటికే అర డజను సెల్ఫీలు లాగేసాను...నాతో పెట్టుకుంటే అయినట్టే.

అవును. నేనేం అబద్ధం చెప్పడం లేదు...ఎందుకంటే నాకు పదిహేనేళ్ళు వచ్చేసినా పట్టుమని పది ఫోటోలు కూడా లేవు. ఆ మాట ఇప్పుడు ఐదేళ్ళ కుర్రాడికి చెప్తే నువ్వు పెరిగిన అడివి, ఆ అడివిలో గుహ ఒక సారి చూపించవా, వెళ్లి సెల్ఫీ తీసుకుంటాను అంటాడు. ఈ ఫోటోలకి నాందీ ప్రస్తావనగా నా బాగా చిన్నప్పటి ఒకే ఒక్క ఫోటో ఇక్కడ జత పరుస్తున్నాను. “క్యూట్ గా ఉన్నాను కదూ” అని నేను మురిసిపోతూ ఉంటే “పెళ్లి చూపుల కి ముందు ఆ ఫోటో చూపించి ఉంటే నాకు ఈ గతి పట్టేది కాదు. మీ వాళ్ళు చాలా మోసం చేసి ఆ ఫోటో చూపించకుండా దాచేశారు.” అని నిట్టూర్చింది మా క్వీన్ విక్టోరియా.

నాకు తెలియక అడుగుతానూ, పెళ్లి చూపుల ముందు అమ్మాయిని పట్టు చీరలూ, నగలతోటీ స్టూడియో లో తీయించుకున్న ఫోటోలూ, మగాడికి అద్దెకి తెచ్చుకున్న బిగుతు సూటూ, బూటూ  ఫోటోలు చూపిస్తారు కానీ చెడ్డీ ఉందో లేదో తెలియకుండా ఉన్న నా చిన్నప్పటి నలుపు-తెలుపు ఫోటోలు ఎవరైనా చూపిస్తారా?

ఈ రోజుల్లో సంగతి అడక్కండి. పెళ్లి చూపులన్నీ వీడియో చూపులే. అమ్మాయీ, అబ్బాయీ ఏం చూపిస్తారో, ఏం మాట్లాడుకుంటారో ఆ ఒక్క గూగుల్ వాడికి మాత్రమే తెలుస్తుంది. తల్లి దండ్రులు రాబోయే కోడలినో, అల్లుడినో పెళ్ళికి వారం కంటే ముందు చూస్తే గొప్పే.

మా చిన్నప్పుడయితే నమ్మండి, నమ్మక పోండి, కలర్ ఫిల్మ్ అమ్మడం, ఫోటో తీశాక దాన్ని డెవలప్ చెయ్యడానికి మొత్తం దక్షిణ భారత దేశానికి మద్రాసులో మౌంట్ రోడ్ లో వేల్ అనే కంపెనీ ఉండేది. 1960 లలో మా చిన్నన్నయ్య పెళ్లి అయినప్పుడు ఒకే ఒక్క రీలు..అంటే 12 కలర్ ఫోటోలు కొనగానే  అమ్మ బాబోయ్ వీళ్ళు ఎంత డబ్బు ఉన్నవాళ్ళో అనుకున్నారు మమ్మల్ని. ఇక కాకినాడలో కలర్ ఫోటోలు తియ్యగలిగే ఒకే ఒక్క కెమెరా ఉన్న ఒకే ఒక్కటి వోలేటి వెంకటేశ్వర రావు గారి స్మైల్స్ స్టూడియో ఒకటే. ఆయన చేత ఫోటోలు తీయించి ఆ రీల్ కడిగించడానికి ....డెవలపింగ్ కి తెలుగు మాట ...ప్రత్యేకంగా ఒక స్నేహితుడి ని రైల్లో మద్రాసు పంపించాం. తీరా ఆ వెధవ దార్లో ఆ రీల్ ఎక్కడో పారేశాడు. ఎలాగా కలర్ ఫోటోలు తీయిస్తున్నాం కదా డబ్బు దండగ అని అని మామూలు బ్లాక్ & వైట్ ఫొటోగ్రాఫర్ ని పెట్ట లేదు. దాంతో మా చిన్నన్నయ్య పెళ్ళి ఫోటో ఒక్కటి కూడా లేదు. ఇప్పుడు మా చిన్నన్నయ్యా లేడు, మా చిన్న వదినా లేదు, స్మైల్స్ స్టూడియో లేదు, వెంకటేశ్వర రావూ లేడు, వేల్ స్టూడియో మద్రాసులో ఉందో లేదో తెలీదు. ఉన్నా బహుశా సెల్ ఫోన్లు అమ్ముతూ ఉంటారు. కలర్ ఫిల్మ్ కడగడం లేదు. అందులో ఏమీ అనుమానం లేదు.

మద్రాసు, ఫోటోలు అనగానే నాకు శ్రీశ్రీ గారి జోక్ ఒకటి జ్ఞాపకం వచ్చింది. ఆయన ఇంకా మహాకవి కాక ముందు ఒక సారి మద్రాసులో ఒక స్నేహితుడు కొత్త గా ఫోటోగ్రఫీ షాప్ పెట్టి “ఇదిగో శ్రీశ్రీ, నువ్వేదో కవిత్వం రాస్తావుగా. నా ఫోటోల షాప్ కి మాంచి ఆసక్తి కరంగా ఉండే ఒక కేప్షన్ రాసి పెట్టు. అది చదవగానే కస్టమర్లు లోపలికి వచ్చెయ్యాలి” అని అడిగాడుట. దానికి శ్రీశ్రీ “ఇచ్చట అందముగా ఫోటోలు తియ్యబడును” అని వ్రాసి ఇస్తే ఆ స్నేహితుడు “ఇదేమిటి. ఇది అందరూ రాస్తారు. ఇంకా వెరైటీ గా ఉండాలి” అంటే శ్రీశ్రీ గారు “ఇచ్చట ఫోటోలు మీ మొహం వలె తీయబడును” అని వ్రాసి ఇచ్చాడుట. ఈ సెల్ఫీ తతంగం అంతా అంతే..మన మొహమే మనం ఫోటో తీసుకుంటాం...నా మొహం లాగ.

మీలో చాలా మందికి జ్ఞాపకం ఉండే ఉంటుంది. సెల్ఫీలు వచ్చే ముందు సెల్ఫ్ టైమర్ అని ఉండేది. బహుశా ఇప్పుడు కూడా మామూలు కెమెరాలలో ఉందేమో. మన దగ్గర మామూలు కెమెరా ఉంటేగా తెలియడానికి. ఆ వెధవ సెల్ఫ్ టైమర్ నా జాతకానికి ఎప్పుడూ పడలేదు. అందులో ఉండే ఐదు సెకన్లో , పది సెకన్లో పెట్టేసి, బటన్ నొక్కేసి పరిగెట్టుకుంటూ మిగతా వాళ్ళతో పాటు ఫోటోలోకి వెళ్ళిపోవడం, వాళ్ళందరూ హాయిగా ఛీజ్, గీజూ అని పళ్ళికిలించుకుంటూ పడడం, నేను మటుకు ఇంకా పరిగెడుతున్నట్టుగానో, లేక పోతే నా వీపో, లేదా తలకాయ కట్ అయిపోయి ఉత్తి మొండెమో....ఎలా పడిందో ఫిల్మ్ కడిగిందాకా తెలిసేది కాదు. ఆ తరవాత వచ్చిన పోలరాయిడ్ కెమెరాలలో ఫోటో అప్పటికప్పుడు వచ్చేది కానీ ఎప్పుడూ అలుక్కుపోయి నా మొహంలా ఉండేది.

ఇక గత ఐదేళ్ళ అనుభవం లో ఈ సెల్ఫీ రోగాలని నేను ఐదు రకాలుగా విభజించాను. అంటే ఒక్కొక్కటే ఒక్కొక్క రకం కేన్సర్ లాంటిది అనమాట.

మొదటిది గొప్ప వాళ్ళతో సెల్ఫీ. అంటే మీరు అమెరికాలో తెలుగు సాంస్కృతిక కార్యక్రమం ..అది ఉగాది కానీ దీపావళి కానీ, జాతీయ స్థాయి జాతర కానీ ఏదైనా సరే....ప్రధాన అతిధులు ఖచ్చితంగా సినిమా వాళ్ళో, రాజకీయం వాళ్ళో అయి ఉంటారు. వాళ్లందరూ ముందు వరసలో కూచుంటారు. మీరు ఆఖరి బెంచీ టిక్కెట్టు కొనుక్కుని, వాళ్ళని జాగ్రత్తగా గమనిస్తూ అవకాశం రాగానే పరిగెట్టుకుని వెళ్లి ఠకీ మని ఒకటి, రెండు, మూడు టక, టకా డజను సెల్ఫీలు లాగేసి ఆ మానవుడు తేరుకునే లోగా వెనక్కి వచ్చేస్తారు. వాటిల్లో మీ మొహం ఎప్పుడూ సెల్ఫీ తీస్తున్న వాడి మొహం లాగానే బిగుసుకు పోయి ఉంటుంది కానీ ఆ చిరంజీవి కానీ, కేసీఆర్ కానీ బుర్ర గోక్కోవడం లాంటిది ఏదైనా చేస్తూ ఉండవచ్చును. కానీ ఆ పది సెల్ఫీలలో కనీసం ఒకటి గౌరవ ప్రదంగా ఉన్నా మీ దేవుడి గదిలో పెట్టుకోడానికి ఆ ఒక్కటీ చాలు.

సరిగ్గా ఈ కారణానికే సెల్ఫీ తియ్యగానే అప్పటికప్పుడు సరిగ్గా వచ్చిందో లేదో చూసేసుకుని, ఒక్క ఫోటో అయినా సరిగ్గా రాగానే తల ఊపుకుంటూ పక్కకి వెళ్లి పోయి మరో సహా సెల్ఫీ బాధితుడికి అవకాశం ఇస్తారు. అదే గనక చిరంజీవి బదులు కాజల్ అగర్వాల్ అయిందో ..ఇక గోవిందా గోవింద. ఒకే సమయంలో వందల కొద్దీ సెల్ఫీలు తీసుకునబడే సందర్భం ఇదే. మరి కొంత మందికి అస్తమానూ పెళ్ళాం, పిల్లలు, మనవలు, మనవరాళ్ళ తో సెల్ఫీలు దిగి మురిసిపోవడం ఒక సరదా. ఈ సంసార బంధాలు ఇంకా లేని అదృష్ట వంతులు సెల్ఫీలు తీసుకున్నా పక్క వాళ్ళని స్నేహితులు అనో, అభిమాని అనో ఎక్కడా అనుమానం రాకుండా జాగ్రత్త పడుతూ ఉంటారు. కానీ అందరికీ జనరల్ పోలిసీ ఏమిటంటే ఎక్కడా అనుమానం రాని సెల్ఫీలే FB లో కానీ వాట్సాప్ లో కానీ బయటపెడతారు. లేక పోతే అంతా గప్ చుప్ వ్యవహారమే.

ఇక పర్యాటకం సెల్ఫీ మూక చాలా మందే ఉన్నారు ఈ ప్రపంచంలో. అంటే వీళ్ళు ఏ అడివికో వెళ్ళినప్పుడు, సూర్యోదయం, సూర్యాస్తమానం సమయంలో యోగా భంగిమ..అంటే ఒంటి కాలు జపం చేస్తూ ప్రకృతిలో మమైకం అయి పోతున్న సెల్ఫీలు, లేకపోతే జలపాతాలలో జలకాల తాలూకు. నేను ఎప్పుడూ ప్రయత్నం చెయ్య లేదు. ఎందుకంటే తీరా నేనూ, మా క్వీన్ విక్టోరియా ఇద్దరం కలిసి ఏకాంతంగా ఏ అడివికో, ఎడారి లోకో, కొండల మీదికో, సముద్రం దగ్గరికో వెళ్ళడానికి ఎందుకో భయం. "ఏ నిముషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు" అన్నాడు కవి. ఏది ఏమైనా ఈ ఫోటోలు బావుంటాయి కానీ అలాంటి సెల్ఫీలు తీసుకోవడం ఎలా సాధ్యమో చస్తే నాకు అర్థం అవదు. ఇంకెవరో తీసిన ఫోటో అయితే పక్కన ఎవరో ఉన్నప్పుడు ఇద్దరూ కలిసి ప్రకృతితో మమైకం అవగలరు కానీ ఎవరికీ వారు విడి విడి గా మమైకం కుదరదు కదా! అంచేత ఇవన్నీ సంకర సెల్ఫీలు...

సంకర సెల్ఫీ అంటే అన్నింటికీ అన్వయించేది పై వాటితో సహా. ....అనగా తను తీసుకున్నా, పక్కన ఎవరు ఉన్నా లేక పోయినా, ఎవరు తీసినా కాస్త క్లోజ్ అప్ లో మొహం గంభీరంగా ఉన్నవన్నీ ఈ సంకర సెల్ఫీ ల కోవలోకి వస్తాయి. దీని వెనక సిద్దాంతం ఏమిటంటే మన సొంత మొహానికి మనం సెల్ఫీ తీసుకున్నపుడు కానీ, అతి దగ్గరగా ఎవరైనా తీసినప్పుడు కానీ హాయిగా నవ్వడం అసాధ్యం అని నా అభిప్రాయం. అనగా హాయిగా నవ్వుతున్న ఎవరి ఫోటో అయినా సరే...ముఖ్యంగా సమంతా, రకుల్ ప్రీత్ సింగ్ బాపతు ...ఆ ఫోటోలు ఎక్కడో దూరం లో కెమెరా పెట్టి జూమ్ అని జూమ్ మీద జుమ్ చేసి తీసినవే కానీ కెమెరా కన్ను సొగసైన సదరు బుగ్గలకి ఆనించి తీసిన బాపతు కాదు కాబట్టి అవి చూచుటకు మాత్రమే సెల్ఫీ..నిజానికి సంకర సెల్ఫీ...

ఇక ఆఖరి అంశం ..అసలు ఇదే నా మొదటి అంశం..అనగా సెల్ఫీ పిచ్చి మరియు పిచ్చి సెల్ఫీ. వీటికి పరాకాష్ట పైన చెప్పినవేమీ కాదు. ఎవరైనా ఎప్పుడైనా చుట్టుపక్కల ఎవరూ లేనప్పుడు బోరు కొట్టి, జేబులోంచి సెల్ ఫోన్ తీసి డజను సెల్ఫీలు తీసేసుకుంటే...అదే పరాకాష్ట.

ఈ జ్ఞానోదయం నాకు మొన్న విమానంలో ఇండియా నుంచి వెనక్కి అమెరికా వచ్చే సుదీర్ఘ ప్రయాణం లో మామూలుగా అయితే కాస్సేపు ఏదో పుస్తకం చదువు కోవడం, సినిమా చూడడం, పేకాట ..అదే లెండి ఎదురుగుండా తెర మీద సోలిటైర్ లాంటివి ...ఇలా కాలక్షేపం చేసేసే వాడిని. ఈ సారి అదేమిటో అక్కడ బయలు దేరిన దగ్గర నుంచి ఇక్కడ దిగిన దాకా...ఒకటే పని. ఆఖరికి విమానం వారి రెస్ట్ రూమ్ లో అద్దం కనపడగానే అప్రయత్నంగా సెల్ఫీ తీసేసుకుని ..ఆ సెల్ఫీ లో నా సుందర వదనార విందం మూడు సార్లు కనపడ గానే ..అది చూడగానే, మా క్వీన్ విక్టోరియా కెవ్వు కేక ..అలాంటి సినిమా కెవ్వు కేక కాదు...నాకు పిచ్చి ఎంత ముదిరి పోయిందో అని భయం వేసి, నాకు నిజంగానే సెల్ఫీ పిచ్చి పరాకాష్ట కి చేరుకుందేమో...ఎందుకైనా మంచిది అమెరికులాసాగా నలుగురితో చెప్పుకుంటే పోతుంది కదా అని ఇదంతా వ్రాసుకున్నాను. ఎలాగా ఆ పనిలో ఉన్నాను కదా అని ఆ విమానం ఫోటో, మరికొన్ని నిజం సెల్ఫీలు, సంకర సెల్ఫీలు కూడా జతపరుస్తున్నాను. చూసి తరించే వారు రించండి. ఇవే కాదు. తాము అందంగా ఉంటాం అనుకునే అమ్మాయిల సెల్ఫీలు FB లోనూ, అన్ని చోట్లా కోకొల్లలు. అవి కూడా చూసి తరించండి..వీలుంటే కామెంట్ కూడా పెట్టండి ,,నా లాగా..

❖❖❖❖❖

**తెలుగు భాషా దినోత్సవం: శ్రీ గిడుగు వెంకట రామమూర్తి -వ్యావహారిక భాషా పితామహుడు**



**గిడుగు రామమూర్తి పంతులుగారు బహుముఖప్రజ్ఞాశాలి ఆంధ్రదేశంలో గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు. వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు, సంఘసంస్కర్త, హేతువాది. ఆయన జయంతి ఆగష్టు29 వ తేదీన తెలుగు భాషా దినోత్సవం'గా పాటిస్తున్నాము. శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో 1863, ఆగస్టు 29న ఆయన జన్మించారు. 'గిడుగు' తల్లిదండ్రులు వెంకమ్మ, వీర్రాజులు.**1931లో ఆయనరాసిన సో-రా మాన్యుయల్ అంతర్జాతీయ ధ్వనిలిపిలో రాయబడిన మొట్టమొదటి వర్ణనాత్మక వ్యాకరణం. (ఇంగ్లీషులో సవరభాషకు వ్యాకరణం). అదే ఏడాది మదరాసు ప్రభుత్వం ఆ పుస్తకాన్ని ప్రచురించింది. 1933లో గిడుగు సప్తతి మహోత్సవంను రాజమండ్రిలో ఆయన శిష్యులు గావించారు. 1933లో ఆంధ్రపండిత భిషక్కుల భాషాభేషజము అనే రచన గావించారు. అదే ఏడాది ఇంగ్లీషు-సవర నిఘంటువును డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన జరిగిన సభలో గిడుగు తన మిత్రుడైన విక్రమదేవవర్మకు అంకితమిచ్చారు. 1933లో వ్యావహారిక భాషలో గిడుగు రాసిన వ్యాసాలన్నింటినీ సంకలనం చేసి వ్యాసావళి అనే పేరుతో ప్రచురించారు. 1935లో 5వ జార్జి చక్రవర్తి రజతోత్సవ పతకాన్ని గిడుగుకు ప్రభుత్వం ప్రదానం చేసింది. వ్యావహారిక భాషలో గిడుగు రాసిన వ్యాసాలన్నింటినీ 1955లో రెండవసారి, 1992లో మూడవమారు ప్రచురించారు. ఆయన గద్యచింతామణి, వ్యాసకవి శరణ్యము, వ్యాస సంగ్రహము అనే రచనలు చేసారు.1934లో ప్రభుత్వం ఆయనకు కైజర్-ఇ-హింద్ అనే బిరుదును స్వర్ణపతకాన్ని ప్రదానం చేసింది. 1936లో సవర-ఇంగ్లీషు నిఘంటువును రూపొందించారు. అదే ఏడాది మదరాసు ప్రభుత్వం ఆ పుస్తకాన్ని ప్రచురించింది. 1936 ఏప్రిల్ 1వ తేదీన ఒరిస్సా రాష్ట్రం ఏర్పడినప్పుడు పర్లాకిమిడి రాజా తన తాలూకా ప్రాంతాన్ని ఒరిస్సాలో చేర్చినప్పుడు ఆయనకు వ్యతిరేకంగా గిడుగు పోరాటం చేసి తరువాత అక్కడ ఉండడం ఇష్టం లేక రాజమండ్రికి తన మకాం మార్చారు. 1940 జనవరి 22వ తేదీన గిడుగు కన్నుమూసారు.

❖❖❖❖❖

WESTMEAD DOCTORS



## GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

## ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

## SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

## ONSITE PATHOLOGY

**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

# కాకరకాయ సాంబార్

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి

హాయ్! బాగున్నారా? కాకరకాయ సాంబార్ ఎలా చెయ్యాలో చెబుతా. కాకరకాయలతో సాంబారేమిటనుకోకండి. చేసి చూడండి. కొంతమంది కాకరకాయలు పై చెక్కు తీసి, ఉప్పునీళ్ళలో ఉడకబెట్టి, తరవాత దాని మొహాన్నింత బెల్లమో, పంచదారో పోసి, ఇంకా అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేసి, దానికి స్వతహాగా వున్న చేదు రుచిని చంపేసి ఏవో చేసేస్తారు. దాన్ని కాకరకాయ అనరు. కీకరకాయ అంటారేమో.

సరే, కాకరకాయ సాంబార్ కి కావల్సిన పదార్థాలు:

చిన్నగ్లాసు కందిపప్పు, కాకరకాయ 1, ఒక స్పూను MTR సాంబారు పొడి, ఇంగువ, కరివేపాకు, పోపు దినుసులు, పసుపు, చింతపండు, ఉప్పు.

**తయారు చేసే విధానం:**

చింతపండు నీళ్ళలో నానబెట్టుకోవాలి. కాకరకాయ చక్రాల్లా తరుగుకోవాలి. స్టౌ వెలిగించి కుక్కరులో పప్పు ఉడికించుకోవాలి. మూకుడులో నూనె వేసి కాకరకాయముక్కలు బాగా ఎర్రగా వేయించాలి. వేగాక చింతపండు పులుసు పోసి, ఉప్పు, పసుపు వేసి, అందులో ఉడికిన పప్పు వేసి ఉడికించాలి. ఆఖర్న జీలకర్ర, ఆవాలు, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ, రెండు పచ్చిమిర్చి పోపులో వేయించి, కొంచెం ఎర్రకారం వేసి పులుసులో కలపాలి. కావాలంటే కొత్తిమీర కూడా వెయ్యచ్చు.



❖❖❖❖❖



**Dr. Murali Thiruvengadam**
MBBS, FRACGP

Principal GP, Conjoint Lecturer
Western Sydney University

Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam

RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE

P: (02)88891383 | F: (02)86254326

# Bulk Billing

OPEN 7 DAYS

New Medical Centre at
## Quakers Hill

Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm

G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763

88891383
Fax: 86254326

www.railwayroadmedical.com.au



# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are finishing times and Varjyam is start and finish times - Standard or Daylight Savings Time (AEST/AEDT) as applicable in Australia.

## ఆగష్టు 2021

ప్లవ ఆషాఢ బ అష్టమి నుండి
శ్రావణ బ అష్టమి

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

**Panchanga Kartas: Neti Sivaramakrishna Sastry (Sydney) & Karra Bhaskara Sarma (Melbourne)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>R - 16:30 to 18:30 | **1** ఆషాఢం<br>బ అష్టమి 12:23<br>భరణి పూర్తి<br>వర్జ్యం 7:58 వ 9:46 | **8●**<br>బ అమావాస్య 23:50<br>పుష్యమి 13:53<br>వర్జ్యం లేదు | **15**<br>శు సప్తమి 14:15<br>స్వాతి 10:11<br>వర్జ్యం 15:29 వ 17:0 | **22●**<br>శు పూర్ణిమ 21:57<br>శ్రవణం 0:48<br>వర్జ్యం 4:42 వ 6:15 | **29**<br>బ షష్ఠి 1:21<br>భరణి 8:9<br>వర్జ్యం 21:39 వ 23:27 |
| **సోమ**<br>R - 7:30 to 9:30 | **2**<br>బ నవమి 14:54<br>భరణి 0:11<br>వర్జ్యం 13:42 వ 15:31 | **9** శ్రావణం<br>శు పాడ్యమి 23:25<br>ఆశ్లేష 14:22<br>వర్జ్యం 2:57 వ 4:34 | **16**<br>శు అష్టమి 12:10<br>విశాఖ 8:53<br>వర్జ్యం 12:40 వ 14:11 | **23**<br>బ పాడ్యమి 20:51<br>ధనిష్ఠ 0:9<br>శతభిషం 23:53<br>వర్జ్యం 7:16 వ 8:51 | **30**<br>బ సప్తమి 3:48<br>కృత్తిక 11:10<br>వర్జ్యం లేదు |
| **మంగళ**<br>R - 15:00 to 16:30 | **3**<br>బ దశమి 17:25<br>కృత్తిక 3:14<br>వర్జ్యం 21:11 వ 22:59 | **10**<br>శు విదియ 22:28<br>మఖ 14:21<br>వర్జ్యం 2:21 వ 3:57<br>వర్జ్యం 22:15 వ 23:50 | **17**<br>శు నవమి 10:1<br>అనురాధ 7:35<br>వర్జ్యం 12:50 వ 14:20 | **24**<br>బ విదియ 20:31<br>పూర్వాభాద్ర పూర్తి<br>వర్జ్యం 6:23 వ 8:0 | **31**<br>బ అష్టమి 6:27<br>రోహిణి 14:10<br>వర్జ్యం 5:10 వ 6:58<br>వర్జ్యం 20:26 వ 22:14 |
| **బుధ**<br>R - 12:00 to 13:30 | **4**<br>బ ఏకాదశి 19:43<br>రోహిణి 6:10<br>వర్జ్యం 12:24 వ 14:11 | **11**<br>శు తదియ 21:17<br>పుబ్బ 14:3<br>వర్జ్యం 21:2 వ 22:35 | **18**<br>శు దశమి 7:49<br>జ్యేష్ఠ 6:7<br>వర్జ్యం లేదు | **25**<br>బ తదియ 20:43<br>పూర్వాభాద్ర 0:13<br>వర్జ్యం 10:16 వ 11:56 | సెలవు దినాలు<br>20 - వరలక్ష్మీ వ్రతం<br>22 - శ్రావణ పూర్ణిమ<br>30 - కృష్ణాష్టమి |
| **లక్ష్మి**<br>R - 13:30 to 15:00 | **5**<br>బ ద్వాదశి 21:31<br>మృగశిర 8:55<br>వర్జ్యం 18:5 వ 19:50 | **12**<br>శు చవితి 19:44<br>ఉత్తర 13:20<br>వర్జ్యం 21:24 వ 22:56 | **19**<br>శు ఏకాదశి 5:34<br>మూల 4:37<br>వర్జ్యం 3:7 వ 4:37<br>వర్జ్యం 13:40 వ 15:11 | **26**<br>బ చవితి 21:39<br>ఉత్తరాభాద్ర 1:20<br>వర్జ్యం 14:11 వ 15:53 | సిడ్నీ<br>సూర్య ఉ అ<br>1 6:47 17:15<br>8 6:41 17:20<br>15 6:34 17:25<br>22 6:26 17:30<br>29 6:17 17:35 |
| **శుక్ర**<br>R - 10:30 to 12:00 | **6**<br>బ త్రయోదశి 22:51<br>ఆరుద్ర 11:6<br>వర్జ్యం 23:55 వ 1:38 | **13**<br>శు పంచమి 18:6<br>హస్త 12:23<br>వర్జ్యం 20:4 వ 21:36 | **20**<br>శు ద్వాదశి 3:22<br>పూర్వాషాఢ 3:15<br>వర్జ్యం 10:48 వ 12:19 | **27**<br>బ పంచమి 23:19<br>రేవతి 3:1<br>వర్జ్యం లేదు | మెల్బోర్న్<br>సూర్య ఉ అ<br>1 7:20 17:32<br>8 7:13 17:38<br>15 7:05 17:44<br>22 6:56 17:50<br>29 6:46 17:56 |
| **శని**<br>R - 09:00 to 10:30 | **7**<br>బ చతుర్దశి 23:37<br>పునర్వసు 12:44<br>వర్జ్యం 21:7 వ 22:48 | **14**<br>శు షష్ఠి 16:14<br>చిత్ర 11:25<br>వర్జ్యం 16:44 వ 18:15 | **21**<br>శు త్రయోదశి 1:16<br>శు చతుర్దశి 23:23<br>ఉత్తరాషాఢ 1:55<br>వర్జ్యం 5:44 వ 7:15 | **28**<br>బ షష్ఠి పూర్తి<br>అశ్విని 5:17<br>వర్జ్యం 0:54 వ 2:39<br>వర్జ్యం 16:2 వ 17:49 | |

vasudeva sutam devam kamsa chanura mardanam |
devaki paramanadam krisnam vande jagadgurum ||


SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

## తెలుగు వాహిని పాఠకుల స్పందన

జీవ శక్తి, సూర్య శక్తి వెలుగులు పంచిన ముఖ చిత్రం బాగుంది... మరి ఆ సూర్య శక్తిని నేటి జీవన విధానంలో సరిగా అందుకోగలుగుతున్నామా?.. 'డి' విటమిన్ ఆవశ్యకతా, అది మనకు ప్రకృతిలో ఎలా లభ్యమవుతుందో మనకందరికీ తెలుసు... సూర్య నమస్కారాల ఆవశ్యకతను మన పూర్వీకుల ఆలోచనలు ప్రతిబింబింపజేసే సంపాదకీయం ఎంతో ఉపయోగకరంగా ఉంది...

సుఖదుఃఖాలను ఒకేలా స్వీకరిస్తూ కర్మను మాత్రమే చేస్తూ, ఫలితాన్ని ఆశించవద్దని అంటూ భగవద్గీతలో శ్రీ పెయ్యేటి రంగారావుగారి భాష్యం బాగుంది... విజయగారి 'ధీరవనిత'లో మహిళలకు మంచి ధైర్యాన్ని అందించారు... లలిత రాంభట్లగారి 'శంకర విజయం' లో ఎన్నో ఆసక్తికరమైన విషయాలు తెలియజేసారు... తమరిశ జానకి గారి 'రాక్షసుడు' బాగుంది... ఇలా ఇంట్లోనే శిక్ష అనుభవిస్తున్న మహిళలు ఎందరో కదా... అంతర్గతంగా ప్రతి స్త్రీ మనసులోని భయాన్ని చిన్న కథలో చక్కగా చెప్పారు... మబ్బుల పల్లకిలో విహరింపజేసారు కమలగారు... విమానంలో ప్రయాణం మొదటిసారి ఇలాగే వుంటుంది... చాలా బాగా వ్రాసారు...

వంశీ 'కొత్త (కరోనా) కథలు-4' పుస్తకావిష్కరణపై సమీక్ష బాగుంది... అందులో భారత ఉప రాష్ట్రపతి గౌరవనీయులు వెంకయ్యనాయుడిగారి ప్రసంగ విశేషాలు, పంచ సూత్రాలు, అందరూ ఆచరింపదగినవిగా వున్నాయి... కరోనా కొంతమందికి 'కల' లాంటి వరమయింది... విజయగారి కలికాలంలో కరోనా 'కలవరం' చాలా బాగుంది... శ్రీమతి డి కామేశ్వరిగారి 'మహిమ' అప్పుడే అయిందా అని అనిపించింది... ముగింపు చాలా బాగుంది... వెరసి ఈ నెల వాహినిలో ప్రతి అంశం చదువరులను ఆకట్టుకునేలా వుంది...

**శ్రీమతి షామీరు జానకీ దేవి, హైద్రాబాద్**

పదహారు అణాల తెలుగు ఆడపడుచు పదహారు శీర్షికల తో ఉషోదయ పసిడి కాంతుల కిరణాల వెలుగు తో తన రాక కై నీరీక్షస్తున్న

గంగమ్మ ఒడిలో ప్రతిబింబిస్తూ గ్రీష్మ రుతువు తనయలు జ్యేష్ఠ ,ఆషాడాలు తోడురాగ మన ముందుకు వచ్చింది

" వాహిని", మాస పుత్రిక విజ్ఞాన సరస్వతి యై నలుదిశల తెలుగు వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ.

చక్కని కథలతో, మదిని మురిపించే కవితలు, కథానికలతో, సర్వ జనులకు జీవన గీత యైన భగవద్గీత ప్రవచనం తో, ఆధ్యాత్మిక, సంగీత, విషయ పరిజ్ఞానం తో ఆలరారు తూ ప్రతి అరచేతి లో అబ్బురంగా, ఆనందముగా ఇమిడి

మనసులను ఉత్తేజ పరుచుటకు వారధిగా నిలిచింది సాహిత్య అభిలాషను ఊపిరి చేసుకొని.

అందరినీ మబ్బుల్లో పల్లకి ఎక్కించి చిన్నారికి నచ్చని పల్లకి వైనం చవి చూపించారు కమల గారు

అందరకీ. కథా గమనం ఉత్కంఠగా సాగింది .భర్త లేఖచదువుతూ

ద్విపాత్రాభినయం కొత్త కోణంగా సాగింది రచనా శైలిలో.

కథ ఎక్కడ దుఃఖానికి దారి తీస్తుందో అని అనుమానం పాఠకులకు కలిగించి సుఖాంతంతో సంతోష పెట్టారు రచయిత్రి గారు .

ఇక గొల్ల పూడి విజయగారు తమ అపార అనుభవం తో లాక్ డౌన్ అనుభవాలు కుటుంబ సభ్యుల మధ్య వుండి ఆఫీస్ పని చేయటం

కుటుంబానికి దూరంగా వుండి ప్రజా సేవ చెయ్యటం వంటి విషయాలతో పోల్చి కరోనా కష్టాలను విశదీకరించారు.

ఇలా తెలుగు కాని ప్రాంతంలో వున్న తెలుగు వారిని ఆనందపరచే తెలుగు వాహిని గా ముందుకు వచ్చింది

సర్వ సుందరాంగియై. అందరూ చదివి ఆశీర్వదించండి వాహిని దినదినాభివృద్ధిచెందాలి అని.

శ్రీ పెయ్యేటి భాస్కర శర్మ, హైద్రాబాద్

❖❖❖❖❖

**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

# INDAUS IMMIGRATION

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

## What we do for Students

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com



## బాలవాహిని

**విశ్వోత్పత్తికి బ్రహ్మవు**

**విశ్వము రక్షింపదలచి విష్ణుడ వనగా**

**విశ్వము జెరుపన హరుడవు**

**విశ్వాత్మక నీవె యగుదు వెలయగ కృష్ణా!**



viSvOtpattiki brahmavu
viSwamu raximpadalachi vishNuDa vanagA
viSwamu jerupana haruDavu
viSwAtmaka nIve yagudu velayaga kRshNA

**ఈ లోకాన్ని సృష్టించే బ్రహ్మవు నీవే!**

**ఈ లోకాన్ని రక్షించే విష్ణువు నీవే!**

**ఈ లోకాన్ని లయం చేసే శివుడవు నీవే!**

**ఓ శ్రీ కృష్ణా! అన్నియు నీవే!**

**శ్రీకృష్ణ జన్మాష్టమి ఆగస్టు 30 వ తేదీ సందర్భంగా మీకందరికీ శుభాకాంక్షలు!**

❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au

❖❖❖❖❖

# నీహారిక

**(గొలుసుకట్టు నవల)**

సంధానకర్త :

**నండూరి రామచంద్రరావు**

మా – మన
'నీహారిక' గొలుసుకట్టు నవల
రచయిత(త్రు)ల సమూహం తరపున

భారతావని బిడ్డలైన
**తెలుగు జాతికి అంకితం.**

## నామాట

నమస్కారం.

గొలుసుకట్టు నవల వ్రాయాలి అన్న కోరిక కలగటానికి కారణాలు రెండు – మొదటిది– ఎప్పుడో 1974 ప్రాంతంలో నేను చదివిన ఒక నవల ఈ ప్రక్రియననుసరించి వ్రాయబడింది. తరువాతి కాలంలో కారణాలు ఏమైనా ఎవరూ ప్రయత్నించలేదు. ఆ ప్రక్రియను తిరిగి ప్రజలలోకి తీసుకువస్తే అన్న ఆలోచన. రెండవది–గమ్యం, గణనీయం, ఫలితం వరులకు ప్రోత్సాహకరం" అయినప్పుడు, పట్టుదలతో సాగితే మనుజులు "భిన్నత్వంలో ఏకత్వం సాధించగలరు" అన్న నినాదాన్ని నిలువెత్తుగా చాటటం.

ఈ 'నీహారిక' నవల గొలుసుకట్టుగా వ్రాద్దామని ఒక వాట్సాప్ సమూహంలో నేను సూచించినప్పుడు నాతోపాటు చేయికలిపినవారిని ఏ ఒక్కరినీ నేను ఎరుగను. అందరూ ఎట్టి పరిచయమూ లేని కొత్తవారు. నాకు వారూ, వారికి నేనూ తెలిసినవారము కాము. అయినా, ఈ ఏకత్వమన్నది సాధించాము. నాతోటి రచయిత(త్రు)లు అందరికీ పేరు పేరునా నా కృతజ్ఞతలు.

ప్రపంచ సాహితీ చరిత్రలో ఇంతమంది కలిసి తలా ఒక భాగాన్ని అందిస్తూ ఒక నవల వ్రాసే విషయంలో ఒక రికార్డు స్థాపించాము మేము.

"ఆ ప్రపంచ రికార్డ్ ఓ గొప్ప విషయమా, అప్పడాలు ఒత్తడంలో కూడా సాధించవచ్చు" అని తలచే వారికి మా రికార్డ్ బద్దలుకొట్టి, మీరూ ఏకత్వ సాధనలో తోడ్పడండి అని మనవి.

భారతీయులుగా మన దేశానికి ఒక అరుదైన గౌరవం సంపాదించాము. ఈ భారతావని బిడ్డయే అయినా, మా (మన)...

**తెనుగుతల్లికి– తెలుగుజాతికి ఈ నవలను అంకితమిస్తున్నాము.**

భవదీయుడు
**నండూరి రామచంద్రరావు**
**హైద్రాబాద్**

నీహారిక గొలుసుకట్టు నవల గతంలో ఆంధ్రభూమి లో ప్రచురింపబడింది.

# నీహారిక

## గొలుసుకట్టు నవల

### 1

**(సండూరి రామచంద్రరావు)**

ఆ అమ్మాయి గుర్తుకు రావటం తోనే, మనస్సుకు ఆహ్లాదంగా ఉంటుంది.

ఆమె వ్యక్తిత్వం గురించి తరువాత గానీ, తెలియని వారి కోసం...

అప్పుడే నూనె బాండీలోంచి తీసిన జిలేబీని చూసుంటారు. పసుపు పచ్చని బంగారపు ఛాయతో, ఎంత మెరిసిపోతుందో... తెంపి నోట్లో ఓ ముక్క వేసుకోవాలి అనిపిస్తుంది, ఎంత షుగర్ ఉన్న వారికి అయినా.. అదే భావన.

ఉదయం అరుణార్ణవం నుంచి, తెల్లటి మిరుమిట్లు గొలిపే సూరీడు ఓ సారి లేత బంగారు రంగులో ఎంత ముద్దొస్తూ కనిపిస్తాడు, స్వచ్ఛం నా స్వంతం అన్నట్టుగా. రాత్రంతా వానపడి, చెట్టు మీద ఉన్న దుమ్ము, ధూళి కడగబడిన, మామిడాకు మీద ఉదయభానుడి కిరణాలు పడితే ఆ ఆకు పన్నె గుర్తుకుతెచ్చుకోండి ఓ సారి. పొద్దున్నే విచ్చుకున్న పసుపు గులాబీని చూడండి, ఆ రోజు మొత్తం ఎంతో చక్కగా గడిచిపోతుంది. ఇన్ని వర్ణనలు అన్నీ కలిపితే ఆమె వర్ణము ఊహించగలము.

ఇహ ఆమె వదనం, స్వచ్ఛతకు, అంతర్గత సౌమ్యతకు మారు పేరు అయిన మల్లెమొగ్గలాగా ఉంటుంది. మంచి పొడుగు. ఇరవై ఏళ్ల ప్రాయంలో అల్లసాని పెద్దనగారి ప్రబంధంలో నాయిక లాగా...

ఆదివారం సాయంత్రం అలా బయటికి షికారుకొచ్చిన రాజు, మూర్తి ఇద్దరూ ఆ అమ్మాయిని చూశారు. మూర్తికి నోట మాట రాలేదు. రాజు ఆగలేక అన్నాడు "దేవుడు ఎంత నిర్దయుడు" ఎందుకు, అన్నట్టుగా కళ్లెగరేశాడు మూర్తి.

"రేపు ఈ అమ్మాయికి పెళ్లయితే ఈమె భర్తకు ఎంత కష్టమో. ఎక్కడ వాడిపోతుందో, ఎక్కడ నలిగిపోతుందో అని అనుక్షణం జాగ్రత్తగా ఉండాలి. అలనాటి

కృష్ణుడయినా, ఏదో నెమలీక తాకించి సరసం చేయవచ్చు గానీ, గోవర్ధనం ఎత్తిన చేయితో ఆమెను పట్టుకుంటే, కందిపోయి, కమిలిపోదూ."

అప్పుడు నోరు పెగిలింది, మూర్తికి.

## 2

## (చిపురుపల్లి శ్రీలక్ష్మి)

"ఒరే! రాజూ!" వారించినట్లుగా అన్నాడు మూర్తి

"ఆమె..." అని ఏదో చెప్పబోతూ...

ఒక్కసారిగా కళ్ళుమూసుకుని తన్మయుడై... ఆమె గురించి తనకు ఏమీ తెలియకున్నా సరే ఇలా వర్ణించాడు...

ప్రకృతి భువికి ప్రసాదించిన అప్సరస ఆమె.

ఆధునిక పోకడలు తెలియని సహజ సౌందర్య రాశి.

ఏ దివి నుండి దిగినదో కానీ, అసూర్యంపశ్య.

ఈనాడు ఇక్కడ మన కళ్ళ పడింది.

లేలేత గులాబీ పువ్వులాంటి ఆ రేకల వైపు ఎవరైనా చూసినా... ఆ గాలిని ఆఘ్రాణించినా... తను తట్టుకోలేదు.

అందుకే రాజూ! ఆమె ఎవరనుకుంటున్నావు?

ఇంట్లోకి బిందెడు నీళ్ళు కావాలంటే కడవ నెత్తిన పెట్టి స్నేహితులతో కలిసి గలగలా నవ్వుతూ మాట్లాడుతూ ఒక కిలోమీటరు దూరం సునాయాసంగా వెళ్ళి వచ్చే అమ్మాయి అందానికి కారణం పని అయితే ఇలాంటి సుందరీ మణులకు ఏ ఒత్తిడి లేని ఆనందకరమైన జీవనం, ఆమె మోములో ఒక మెరుపు తెస్తూంటే...

కాటుక దిద్దిన సోగకళ్ళు వింత కాంతులీనుతుంటే...

ఆ మొహం వర్ణించడానికే రోజంతా చాలదు. ఇంత అందాల భరిణె ఈ మహానగరంలోకి ఎందుకు రావాల్సి వచ్చిందో... అంటూ ఆర్ద్రోక్తిగా ఆపాడు.

## 3

## (శ్రీధరాల రమణి వరప్రసాద్)

మూర్తి ఏం చెబుతాడో అని చెవులను చాటంత చేసుకుని వింటూ కళ్లకు మాత్రం ఆమెను చూసే పని అప్పగించాడు రాజు. పేరుకి రాజు అయినా బుద్ధిలో మాత్రం అంత గొప్పవాడు కాదు. తన స్నేహితునికి తన దేవత గురించి ఎలా చెప్పాలో అర్థం కాక ఏం చెప్తే ఈ చూపుల వేడి నుండి ఆమెకి ఉపశమనం కలుగుతుందో తెలియక అయోమయంలో మూర్తి తన మాటలను ఆపాడు.

"ఊ.. ఎందుకు రావాల్సి వచ్చిందో అని తెలిసినట్టుగా చెప్తున్నావు. నీకు తెల్సురా ఆ అమ్మాయి?" రాజు అనడంతో, ఆడపిల్లలతో స్నేహితుని ప్రవర్తన తెల్సిన మూర్తికి తన దేవతకు ఏమవుతుందో అని భయం వేసింది.

"ఎలా అయినా ఈ దిష్టి కళ్ల నుండి ఆమెని కాపాడాలనే ఉద్దేశంతో" ఎవరో తెలియాలేంట్రా చూస్తుంటే తెలియడం లేదా? ఆమె ఈ ఊరుకి కొత్త అని, అ, ఆలు తప్ప డిగ్రీలు లేవని, ఏ పల్లెటూరి నుండో ఇప్పుడే ఇక్కడికి వచ్చినట్టుందని. ఆ సోగ కళ్ళు ఎవరినో వెతుకుతున్నట్టు ఉన్నాయి కదరా అని చెప్తున్న మూర్తికి రాజు అడ్డుతగిలాడు.

"ఏదో పని మీద అమ్మతోనో, నాన్న తోనో లేదా తెల్సిన వాళ్లతోనో ఇక్కడికి వచ్చిందేమోరా" అన్నాడు.

"ఈ వయసులో ఆ కాటుక కళ్ళు వెతికేవి అమ్మా నాన్నలనా? ఏమనుకుంటున్నావురా నువ్వు? అన్నాడు మూర్తి.

"సరే పెద్దగా చదువులేని పల్లెటూరి ఈ సోగ కళ్ల చిన్నది వరకూ నువ్వు చెప్పింది ఒప్పుకుంటున్నా ఆ కాటుక కళ్ళు వెతికేవి అమ్మనాన్నల్నో, అయిన వాళ్లనో మాత్రం కాదురా" అన్నాడు రాజు.

"మరి ఎవర్నిరా?" అని బాధగా అడిగాడు మూర్తి.

"ఎవరినో వెతుకుతున్నాయి ఆమె కళ్ళు..."

"ఎవరిని?... అది నాకు తెలియదు..."

రాజు మాటలు మూర్తిని ఒక్కసారిగా ఆలోచనలో పడేశాయి...

## 4

## (పాతూరి రాజేంద్రప్రసాద్ వర్మ)

కొన్నిరోజుల తర్వాత ఒకనాడు ఆకాశం మేఘావృతమైంది. వర్షం వస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి.

ఒంటరిగా నడుస్తున్న ఆ అమ్మాయి తడబడుతోంది. వర్షం చూసి భయపడుతోంది. మూర్తి ఆ అమ్మాయిని గమనించాడు. ఆమెకి గొడుగు పట్టాలని అనుకున్నాడు. ఏమి అనుకుంటుందో అన్న అనుమానం మనసుని పీకుతోంది. అతని కోరిక తీరేలా ఆమె భయం నిజమయ్యేలా చినుకులు మొదలయ్యాయి. చినుకులు ఆమె చీరను తడుపుతున్నాయి. చంద్రబింబంలాంటి ఆ అమ్మాయి మోముపై పడి కిందకి జారాలా వద్దా అని సందేహిస్తున్నాయి.

"గొడుగు కావాలా?" ప్రశ్నించాడు. అమ్మాయి కాటుక కళ్ల రెప్పలు టపటప లాడించింది. ఎవరు మీరు అన్న సందేహం మొహంలో కనిపించింది.

"వర్షంలో తడిసిపోతున్నారు కదా?" మూర్తి జవాబిచ్చాడు.

"గొడుగు నాకు ఇస్తే మీరు తడిసి పోతారు కదా..." అమ్మాయి సందేహం...

"మొగవాళ్లు తడిసినా పర్వాలేదు.. మీ లాంటి అందమైన అప్సరసలు తడిస్తే అందరి చూపులూ మీ మీద పడతాయి. అది నేను భరించలేను..." మూర్తి మాటలలో గొప్ప అభిమానం కనిపించింది.

తడిసిన అందమైన అమ్మాయి కళ్లలో విస్మయం... వర్షానికి తడిసిన చీర జాకెట్‌లలో ఆమె అందాలు కనువిందు చేస్తున్నాయి. చుట్టు పక్కల వారు ఆబగా చూస్తున్నారు.

"గొడుగు నాకు ఇస్తే మీరు తడిచిపోతారు... గొడుగులోకి మీరూ రావచ్చు కదా"

అందమైన ఇష్టమైన అమ్మాయి ఆహ్వానం. మూర్తిని ఉక్కిరిబిక్కిరి చేసింది...

ఆత్రుతగా ముందుకు కదిలాడు..

ఇంతలో, అకస్మాత్తుగా...

## 5

### (శ్రీమతి దినవహి సత్యవతి)

కన్నుమూసి తెరిచేలోగా 'స ర్ ర్ ర్ ర్ ర్...'మంటూ వచ్చి సడన్ బ్రేకుతో కీచుమంటూ దాదాపుగా మూర్తిని రాసుకుంటునట్టుగా ఆగింది ఒక అధునాతన ఆడీ కారు.

ఆనందంగా ఆ అందమైన యువతితో ఒక గొడుగులో ఆ వర్షంలో రాసుకుంటూ నడుస్తూ హాయిగా క్షణాలు గడపవచ్చు అనుకుంటూ ఊహాలోకంలో తేలిపోతున్న మూర్తి తత్తరపడి క్రింద పడబోయి తమాయించుకున్నాడు.

ఆగిన కారులోంచి ఒక యువకుడు దిగాడు. మబ్బులు కమ్మి మసగ్గా ఉన్న వాతావరణంలో అతడి ముఖం సరిగ్గా అగుపడలేదు మూర్తికి.

ఆ వ్యక్తి ఎవరా అనే ఆలోచనలో ఉండగానే 'నీహారికా!' అంటూ ఆ యువతిని ఉద్దేశించి పిలిచాడావ్యక్తి. పిలిచాడు అనేకంటే అరిచాడు అంటే బాగుంటుందేమో!

'అబ్బ! ఈ అందమైన యువతి పేరు నీహారిక అన్న మాట! ఓహ్ ఎంత అందమైన పేరు?' అనుకున్నాడు.

ఇంతలో మళ్ళీ 'నువ్వు ఈ సమయంలో ఇక్కడున్నావేంటి?' అన్న అతగాడి కరకు స్వరం చెవులకు సోకింది. వెంటనే నీహారిక వైపు చూశాడు మూర్తి.


ఆమె ఆ వ్యక్తిని చూడగానే బెదిరినట్టుగా అవడం, అతడి గద్దింపుకి తలవంచుకోవడం గమనించాడు మూర్తి.

'ఇదేమిటీ? నీహారిక అతగాడికి ఎందుకు భయపడుతోంది? అసలు అతడెవరు?' ఇలా ఎన్నో ప్రశ్నలు మూర్తి మస్తిష్కాన్ని కందిరీగల్లా చుట్టుముట్టాయి...

గబగబా నీహారిక ప్రక్కన చేరి గుసగుసగా 'ఎవరతను?' అని అడిగాడు మూర్తి.

ఏదో సమాధానం చెప్పబోయిన నీహారిక భుజంపైన ఆగంతకుని చేయి పడింది. ఆమె తలతిప్పి చూసి షాక్ తింది...

❖❖❖❖❖


SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by DSLRCREW

## పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం : ఆడపడుచు (1967)

సంగీతం : టి. చలపతి రావు

గీతరచయిత : సి.నారాయణరెడ్డి

నేపధ్య గానం : సుశీల

పల్లవి :

అన్నా... నీ అనురాగం ఎన్నో జన్మల పుణ్యఫలం

ఓ అన్నా నీ అనురాగం...

పుట్టిన రోజున మీ దీవేనలే... వెన్నెల కన్నా చల్లదనం

ఓ అన్నా నీ అనురాగం..

చరణం 1 :

మల్లెలవంటి మీ మనసులలో చెల్లికి చోటుంచాలి

ఎల్లకాలము ఈ తీరుగానే చెల్లిని కాపాడాలి..

పుట్టిన రోజున మీ దీవేనలే... వెన్నెల కన్నా చల్లదనం

ఓ అన్నా నీ అనురాగం.... ఎన్నో జన్మల పుణ్యఫలం

ఓ అన్నా...

చరణం 2 :

అన్నలు మీరే నా కన్నులుగా... నన్నే నడిపించాలి

తల్లీ తండ్రీ సర్వము మీరై... దయతో దీవించాలి

పుట్టిన రోజున మీ దీవేనలే... వెన్నెల కన్నా చల్లదనం

ఓ అన్నా నీ అనురాగం... ఎన్నో జన్మల పుణ్యఫలం

ఓ అన్నా...

చరణం 3 :

ఇల్లాలినై నేనెచటికేగినా... చెల్లిని మదిలో నింపాలి

ఆడపడచుకు అన్నివేళలా... తోడూ నీడగా నిలవాలి

పుట్టిన రోజున మీ దీవేనలే... వెన్నెల కన్నా చల్లదనం

ఓ అన్నా నీ అనురాగం... ఎన్నో జన్మల పుణ్యఫలం

ఓ అన్నా..

https://www.youtube.com/watch?v=SErIefp4P74

❖❖❖❖❖

రాఖీ దినోత్సవం ఆగష్టు22, ఈ సందర్భంగా అన్నా-చెల్లి, అక్కా-తమ్ముళ్ళకు శుభాకాంక్షలు.

## శిధిల నగరం – 6

(నెవిల్ షూట్ నవల "Ruined city" కి అనువాదం)

అనువాద కర్త: జి.వి.సోమనాధ శాస్త్రి (సోమసుధ), హైద్రాబాద్

(అలసటగా కనిపిస్తున్న వారన్ కి కొన్నాళ్ళు సెలవు తీసుకొమ్మని మోర్గాన్ సలహా యిస్తాడు. తాను ఆ యింట్లో పని మానుకోదలుచుకొన్నట్లు బట్లర్ ఇవాన్ యజమాని వారన్ కి చెబుతాడు. దొరసానమ్మ యిల్లు వదిలి వెళ్ళిపోయిందని, అయ్యగారు యిల్లు అమ్మేస్తున్నారని విని పని వాళ్ళంతా చర్చించుకొంటారు. ఆఫీసులో కింద పడ్డ పెన్సిల్ని తీస్తున్న వారన్ కొద్ది క్షణాలు కడుపులో నొప్పి వచ్చి గిలగిలలాడుతాడు. తరువాత....)

@@@@@@@@

వారన్ మెల్లిగా కుర్చీలో నుంచి లేచి, జాగ్రత్తగా తన గదిలో కొంతసేపు నడిచాడు. తరువాత అతనిలో విశ్వాసం పెరిగి మామూలుగా నడవసాగాడు.

"వ్యాయామం" తనలో అనుకొన్నాడతను. "ఇంకా బాగా వ్యాయామం చేయాల్సి ఉంది. పట్టించుకోకపోతే ఏభై ఏళ్ళకే చనిపోతాను."

సాయంత్రం ఏడు గంటలకు తాను కొత్తగా తీర్మానించుకొన్నట్లు అతను యింటికెళ్ళే దారిలో సగం దూరం నడిచాడు. బయట బారులు తీరిన దీపాలతో మెరిసే వీధులన్నీ చల్లటి వాతావరణం వల్ల తడిసి ఉన్నాయి. ఉన్నట్లుండి అలసట వల్ల కళ్ళు తిరిగినట్లు అనిపించింది. వెంటనే టాక్సీ పట్టుకొని గ్రోస్నా స్క్వేర్ లోని యింటికి చేరుకొన్నాడు

"ఇలా పరుగులు తీయటం కన్నా, రోజులో కొంత సమయం వ్యాయామం చేస్తే మంచిదనిపిస్తోంది" అనుకొన్నాడతను.

ఇంటికి రాగానే స్నానం చేసి కొద్దిగా విస్కీ తాగాడు. అతనిలోకి కొత్త శక్తి వచ్చినట్లు అనిపించింది. బట్టలు మార్చుకొని ఒంటరిగా భోజనానికి కూర్చున్నాడు. మొదటి ముద్దకే అతనిలో ఆకలి చచ్చిపోయింది. ఏదో కొద్దిగా తిని గ్రంధాలయపు గదిలోకి వెళ్ళాడు. అక్కడ రెండు కప్పుల కాఫీ, కొద్దిగా బ్రాందీ పుచ్చుకొన్నాక ఒంట్లో బాగున్నట్లు అనిపించింది. నిప్పుగూటికి దగ్గరలో ఉన్న వాలుకుర్చీలో నడుం వాల్చి నిద్రపోవటానికి ప్రయత్నించాడు.

వారన్ కు నిద్రపట్టదని తెలుసు. గత రాత్రి అతను అతికష్టంపై నిద్రపోయాడు. నిద్రమాత్ర లేకుండా తను నిద్ర పోలేడని అతనికి తెలుసు. ఇన్నేళ్ళుగా అతను దానికే అలవాటు పడ్డాడు. మంచి నిద్ర పట్టాలంటే శారీరకంగా అలసిపోవాలి. ఉన్నపాటున అతనికి మంచి వ్యాయామం తప్పనిసరి. రోజుకి యిరవై మైళ్ళు, ఒక వారం పాటు నడవాలి.

కారు, రైలు లేదా విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు, కనీసం అంచెలంచెలుగా కొంత సమయమైనా, అతను మగతనిద్ర పోగలడు. ఇంట్లో మాత్రం నిద్ర మాత్ర లేకుండా నిద్రపోలేడు. కానీ అతనికి కారులో మంచి నిద్ర పడుతుంది. దాని వల్ల అతను కోలుకొని తన ఆరోగ్యం బాగుపడేవరకు, రోజుకి యిరవై గంటలు నడవగలడు.

అతను వాలుకుర్చీలోంచి లేచి బెల్ కొట్టాడు. చేతి గడియారం పది గంటలను చూపుతోంది. ఇవాన్స్ రాగానే "డొనాగ్ ఎక్కడ?" అని అడిగాడు.

"హౌస్ కీపర్ గదిలోనయ్యా!"

"అరగంటలో నాకు కారు సిద్ధం కావాలని చెప్పు."

"అలాగేనయ్యా!"

"టాంకును పూర్తిగా నింపమని చెప్పు. వెచ్చని దుస్తులు కూడా కారులో ఉంచమను. నేను చాలా దూరం వెళ్ళాలనుకొంటున్నాను."

వారన్ తిన్నగా తన గదిలోకి వెళ్ళి, సంయుక్త రాష్ట్రాల్లో ఎప్పుడో కొన్న వ్యాపారస్తులు ధరించే కోటును వేసుకొన్నాడు. దానిపై బరువైన ఓవర్ కోటును ధరించి, మెడ చుట్టూ ఉత్తరీయాన్ని చుట్టుకొన్నాడు. ఇవాన్స్ చేతికి బ్రాందీ నింపమని ఒక ఫ్లాస్కుని యిచ్చాడు.

అతనలా రోడ్డు ప్రయాణానికి చెందిన ఏర్పాట్లను ముగించుకొని, జేబులో పర్సును తీసి చూసుకొన్నాడు. దానిలో పద్దెనిమిది పౌండ్లు కనిపించాయి. ఆ మొత్తం తనకు సరిపోతుందనిపించింది.

హౌస్ కీపర్ గదిలో డొనాగ్ యించుమించు అవే ఏర్పాట్లలో ఉన్నాడు. ఫిబ్రవరి నెల చల్లని రాత్రిలో తెలియనంత దూరం కారుని నడపాలన్న మోజు అతనికి లేదు. తన కోసం భగవంతుణ్ణి ప్రార్థించాడు.

పనిపిల్ల ఎల్సీ ఒక చిన్న పొట్లంతో అతని వద్దకొచ్చింది.

"నీ కోసం చేసిన శాండ్ విచ్ లు" సిగ్గుపడుతూ చెప్పిందామె. "సోపు విత్తులు అద్దిన చిన్న రొట్టె ముక్క కూడా సర్దాను. అయ్యగారు ఈ చలి రాత్రిలో నిన్ను ఎక్కువసేపు బయట ఉండనీయరని ఆశ పడుతున్నాను."

తనపై ఆమె ఆపేక్షకు డ్రైవరు కళ్ళు తళుకుమన్నాయి.

ఆమె అందించిన పొట్లాన్ని తీసుకొని, కృతజ్ఞతగా చూస్తూ "ధన్యవాదాలు " అంటూ గొణిగాడు. "టిఫిను వేళకు రాలేకపోయినా, మధ్యాహ్నం రెండున్నరకు ఎలాగైనా నిన్ను కలుస్తాను."

ఆమె చిరునవ్వు నవ్వింది. "నువ్వు రాలేవేమో! ఈ సినిమా కార్యక్రమం మానుకొందాం."

"అలా కాదు. నేను తప్పకుండా వస్తాను" ఆమె కళ్ళలోకి ఆప్యాయంగా చూస్తూ చెప్పాడు.

అప్పటికే తను కారుని యింటి ముందు నిలబెట్టాడు. ఎల్సీ దగ్గర నుంచి డ్రైవరు కారు దగ్గరకి, ఇవాన్స్ గ్రంధాలయంలోకి వెళ్ళారు.

"కారు సిద్ధంగా ఉందయ్యా!" బట్లర్ వారన్ కి చెప్పాడు.

ప్రయాణానికి సిద్ధంగా ఉన్న అతను మెల్లిగా కుర్చీలోంచి లేచాడు. ఒంట్లో నలత వల్ల, దీర్ఘమైన రాత్రి ప్రయాణంపై మొదట్లో ఉన్న ఉత్సాహం ప్రస్తుతం తగ్గుతున్నట్లు అనిపించినా, అతను వెళ్ళటానికే మొగ్గుచూపాడు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో కొంచెమైనా నిద్రపోగలడు.

"సరె! ఇవాన్స్!" బట్లర్ తో అన్నాడు. "నేను కొన్ని రోజుల పాటు బయటే ఉంటాను."

"బేగ్ సర్దమంటారా?"

"వద్దు. దాని అవసరం లేదు."

వారన్ యింట్లోంచి బయటకొచ్చి కారుని సమీపించాడు. రాత్రి బయట బాగా చల్లగా ఉన్నప్పటికీ, ఆ యింటిని వదిలి వెడుతున్నందుకు అతనికి ఆనందంగా ఉంది. వెండి బొత్తాలున్న పొడపైన నీలం కోటు, డ్రైవరు టోపీలో చురుగ్గా ఉన్న డొనాగ్, వారన్ కోసం కారు వెనుక తలుపు తెరిచాడు. అతను లోనికెక్కాక ఇవాన్స్ రెండు రగ్గులను అందించాడు. వాళ్ళు కొద్ది క్షణాలు నిలబడ్డాక, డ్రైవర్ తన సీటు వైపు ఉన్న లిమొజిన్ కారు తలుపు తెరిచాడు.

"ఎక్కడికయ్యా?" డొనాగ్ అడిగాడు.

" గ్రేట్ నార్త్ రోడ్డుకి పోనీయి" వారన్ పరధ్యానంగా చెప్పాడు. "నేను చెప్పేవరకూ కారును ఆపొద్దు."

ఇవాన్స్, డొనాగ్ లిద్దరూ అర్థం కాక ఒకళ్ళ మొహాలు ఒకళ్ళు చూసుకొన్నారు.

"మంచిదయ్యా!" అంటూ డ్రైవర్ కారెక్కి తన సీట్లో సర్దుకొన్నాడు.

వారన్ ఒక రగ్గు తీసి తన చుట్టూ కప్పుకొన్నాడు. కారు బయల్దేరింది. వారన్ ముందుకొంగి కారులోని లైట్ ఆర్పి, వెనుక సీట్లో సర్దుకొన్నాడు.

సన్నగా తుంపరులు మొదలై ఖాళీ వీధులన్నీ తడవసాగాయి. డొనాగ్ కారును నడుపుతూ 'ఈ రాత్రి తనకేం జరగబోతోందో' అని ఆశ్చర్యపోతున్నాడు.

వారన్ అంటే అతనికి యిష్టమే, కానీ ఆకస్మికంగా అయ్యగారి జీవితంలో వచ్చిన మార్పులకు బాధపడుతున్నాడు. ప్రస్తుతం తానొక సంకటంలో యిరుక్కొన్నట్లు డ్రైవర్ భావించాడు.

వంటవాడు తను చాలా తక్కువ తిన్నందుకు బాధపడ్డాడు. తరువాత డొనాగ్ ఒక కప్పు కాఫీ తాగుదామనుకొన్నాడు. కానీ ఈ లోపునే ఈ ప్రయాణం తగులుకొంది.

బైపాస్ రోడ్డు దాటాక డ్రైవర్లో కాస్త ఒత్తిడి తగ్గింది.

వెనుక సీట్లో వారన్ ఒక వైపు తల పెట్టి అడ్డంగా పడుకొన్నాడు. అతను పూర్తిగా చీకట్లో ఉన్నాడు. తన ఎదురుగా ఉన్న కిటికీలోనుంచి వేగంగా వెనక్కి వెళ్ళిపోతున్న వీధి దీపాలను, సైన్ బోర్డులను కొంతసేపు గమనించాడు.

ప్రస్తుతం బయట కురుస్తున్న వర్షం వల్ల కారు కిటికీ అద్దాలు అలుక్కుపోయి, రోడ్డు మీద దీపాలు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్ని సమయాల్లో వారు చీకట్లో, తడిసిన రిబ్బనులాంటి రోడ్డు మీద సాగిపోతున్నారు. కారు ముందు హెడ్ లైట్లు అయిదు వందల గజాలు మాత్రమే చూపిస్తాయి. కారింజను మూలుగు, 'హుష'సే తడి టైర్ల శబ్దాలు అతన్ని జోకొడుతుంటే, మగతనిద్ర నుంచి వారన్ మత్తునిద్రలోకి జారుకొన్నాడు.

వర్షం కురిసే రాత్రిలో, గంటకు నలభై అయిదు మైళ్ళ స్థిరమైన వేగంతో పెద్ద ప్రయత్నం, అలుపు లేకుండా లిమొజిన్ జారిపోతోంది. డొనాగ్ తాను తెచ్చుకొన్న వేడి వేడి తీపి పదార్థాలను, కారు నడుపుతూనే, జుర్రుకొని తింటున్నాడు. అప్పుడప్పుడు సిగరెట్లు కాలుస్తున్నాడు. రాత్రంతా వర్షం ఆగి ఆగి కురుస్తోంది.

నలభై నిమిషాల తరువాత గ్రాంథోం చేరుకొని, అక్కడ ఒక కారు షెడ్డు ముందు ఆగాడు. షెడ్డులోని పనివాడు నిద్ర కళ్ళతో వచ్చి, పెట్రోలు గొట్టాన్ని చేతిలోకి తీసుకొన్నాడు. డొనాగ్ కారు దిగి టాంక్ నిండా పెట్రోలు నింపించాడు. వెనక్కి తిరిగి వర్షంతో తడిసిన గాజు తలుపు లోంచి కారు వెనుక సీట్లోకి తొంగిచూసాడు.

వారన్ కళ్ళు తెరవటం గమనించి, ఆ కారు తలుపు తెరిచాడు.

"కారులో పెట్రోలు కొట్టిద్దామని ఆపానయ్యా!" డొనాగ్ యజమానికి చెప్పాడు. "ఇప్పుడే బయల్దేరుతాను."

"డబ్బులు సరిపోతాయిగా?" వెనుక సీట్లో పడుకొన్న వారన్ లేవకుండానే అతన్ని అడిగాడు.

"సరిపోతాయి."

వారన్ పడుకొనే రోడ్డు వైపు తల తిప్పాడు. "ఎక్కడికొచ్చాం?"

"గ్రాంథోం" డ్రైవర్ సందేహిస్తూనే సమాధానమిచ్చాడు. "కాఫీ గానీ, టీ గాని తాగుతారా అయ్యా? ఆ ముందొక టీ దుకాణం తెరిచి ఉంది."

"నాకొద్దు. కావాలంటే నువ్వు తాగు" వారన్ బదులిచ్చాడు.

"మంచిదయ్యా! ప్రస్తుతం నాక్కూడా అవసరం లేదు. ఇంకా ఉత్తర దిక్కుగానే పోనిమ్మంటారా?"

"తిన్నగా. ."బదులిచ్చాడతను. "న్యూకాజిల్ కి వాయువ్యంగా ఉన్న కొండల్లోకి పోనియ్యి. న్యూకాజిల్ కి, కార్లైల్ కి మధ్యగా....."

"మంచిదయ్యా" అంటూ వారన్ పడుకొన్న వైపు కారు తలుపు మూసి, వెనక్కి తిరిగి పెట్రోలుకి డబ్బు చెల్లించాడు.

"చాలా దూరం వెడుతున్నారా?" గేరేజ్ మనిషి అడిగాడు.

ఎంత దూరం పోవాలో తనకే తెలియదు. గేరేజ్ మనిషికి ఏమని చెబుతాడు?

"ఇంకా రెండు వందల మైళ్ళ పైన. . .బ్లడీ!" కోపాన్ని అణుచుకొంటూ డ్రైవర్ బదులిచ్చాడు. "నేనొక ఖరీదైన యింటికి కాపలా కుక్కను."

అతను లోనికెక్కి ఉద్వేగాన్ని అణుచుకొంటూ చీకటి రాత్రిలో నిర్మానుష్యమైన రోడ్డు మీద కారును పోనిచ్చాడు. ఆ రాత్రంతా అప్పుడప్పుడు మిరుమిట్లు గొలిపే హెడ్ లైట్ల వెలుతురులో అరవై మైళ్ళ వేగంతో దూసుకుపోయే లారీలను దాటిపోతున్నాడు. నెవార్క్ దగ్గర తిరిగి వెనుక సీట్లోకి చూసాడు. వారన్ మళ్ళీ నిద్రలోకి జారుకొన్నట్లు కనిపించింది. చేతి వాచీ చూసుకొంటే పావు తక్కువ రెండు చూపిస్తోంది. డొనాగ్ కారును నడుపుతూనే ఉన్నాడు.

బాట్రీ ప్రాంతానికి చేరుకొన్నాక, కారు నడుపుతూనే తన ప్రియురాలు ఎల్సీ యిచ్చిన మూటను విప్పి శాండ్ విచెస్ తినసాగాడు. ఆమెను సినిమాకు తీసుకెళ్ళాలన్న తన కోరిక ఫలించేలా లేదు. వీలైతే ఆమెకు టెలిగ్రామైనా పంపాలనుకొన్నాడు. ఆమె తన అసక్తతను అర్ధం చేసుకొంటుంది. ఆమె యిచ్చిన సోపు విత్తుల రొట్టెను తిన్నాడు. అప్పటికి డోంకాస్టర్ దాటాడు.

"మధ్యలో ఈ దరిద్రగొట్టు ఊళ్ళొకటి" అసహనంతో తిట్టుకొన్నాడు. "దారిలో యింకా ఎన్ని తగులుతాయో?"

బరోబ్రిజ్ ప్రాంతమంతా చిమ్మచీకటిగా ఉంది. కానీ ఆ చీకట్లోనే ఆ ప్రాంతంలో ఒకరిద్దరు వీధుల్లో తిరగటం గమనించి అతను ఆశ్చర్యపోయాడు. "ఈ ప్రాంతాల్లో ప్రజలు తెల్లారకుండానే లేస్తారనుకొంటా!" అనుకొన్నాడు. కొంత సేపయ్యాక, మెల్లిగా కారు కొండ ప్రాంతం నుంచి దిగువకు ప్రయాణిస్తూ టైన్ లోయలోకి ప్రవేశించింది.

డ్రైవరు కారు నడుపుతూనే తలను వెనక్కి తిప్పాడు. వారన్ లేచి కూర్చోవటం కనిపించింది.

"అయ్యా! న్యూ కాజిల్ నుంచి కార్లైల్ వెళ్ళే రోడ్డు చేరుకొన్నాం" చెప్పాడతను.

"ఇక్కడ ఆపు" వారన్ అన్నాడు. "నీ దగ్గరున్న పటం యిలాగియ్యి."

డ్రైవరు కారును రోడ్డు పక్కకు ఆపి తన దగ్గరున్న పటాన్ని యజమానికి యిచ్చాడు. అప్పటికి ఏడు గంటలు కావస్తోంది. సూర్య కిరణాల వెలుతురులో గ్రామప్రాంతమంతా ఒళ్ళు విరుచుకొంటోంది. రాత్రి కురిసిన వాన తాలూకు భీభత్సమంతా ఆ పరిసర ప్రాంతాల్లో కనిపిస్తోంది. వణికించే చల్లనిగాలి ఒంటికి తగులుతూంటే, పలుచని మేఘాలు చుట్టూ ఉన్న పర్వత శిఖరాలను ఢీ కొడుతున్నాయి.

"మనమెక్కడున్నాం?" వారన్ అడిగాడు.

" కార్బ్రిజ్ అయ్యా! దూరంగా కనిపించేదదే! ఆ నది పేరు టైన్."

"అర్థమైంది" అన్నాడు వారన్. తన చేతిలోని దేశపటాన్ని కొన్ని నిమిషాలు చదివి, దాన్ని డొనాగ్ కి వాపసిచ్చాడు.

"కార్లైల్ వైపు పోనీయి" చెప్పాడతను. "కనుమ చివరలో వచ్చే గ్రీన్ హెడ్ చేరగానే ఆపు."

డొనాగ్ ఒక నిమిషం పటాన్ని అధ్యయనం చేసి "మంచిదయ్యా!" అన్నాడు. స్టీరింగు వైపు తిరిగి కారును ముందుకు ఉరికించాడు.

అరగంటలో కారును మరల రోడ్డు పక్కన ఆపి వారన్ వైపు తిరిగాడు. "మీరు చెప్పిన చోటిదేనయ్యా!"

వారన్ కప్పుకొన్న రగ్గులను పక్కకు తప్పించి లేచి, మెల్లిగా ఒళ్ళు విరుచుకొన్నాడు. కారు దిగగానే తనను చుట్టేసిన ఉల్లాసకరమైన ఉదయపు గాలి అతనిలో కొత్త శక్తిని నింపింది. రాత్రంతా కరువు తీరా నిద్రపోవటంతో అతని మనసు తేలికపడింది .

తాను నిలబడ్డ ప్రాంతం తీరెలాంటిదో చూడటానికి కారు దగ్గర నుంచి ముందుకెళ్ళి చుట్టూ గమనించాడు. నల్లని పొదలతో అలరారే కొండలు, రెండు బాటల కూడలి, బాటకు ఆనుకొని పల్లంలో ఉన్న చిన్న రైల్వే స్టేషను, ఒకటి రెండు యిళ్ళు కనిపించాయి. అతని తలకు కొన్ని వందల అడుగుల ఎత్తులో బూడిదరంగు మేఘాలు తమను అడ్డుకొంటున్న కొండలపై ఆవేశంతో దాడి చేస్తున్నాయి. అది విశాలమైన ఏకాంత ప్రదేశం.

"ఇది చాలు" బిగ్గరగా అన్నాడతను. వెనక్కి తిరిగి కారుని సమీపించాడు.

(సశేషం)

❖❖❖❖❖


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au